తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :246 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 19 గురువారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## అమిత్ షా వ్యాఖ్యలపై
# కాంగ్రెస్ భగ్గు
పార్లమెంట్ ఆవరణ ముందు అంబేడ్కర్ చిత్రాలతో నిరసన

**న్యూఢిల్లీ,డిసెంబర్18తెలుగు వెలుగు :**

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్,

వివరాలు 2లో

## మరో ఉచిత హామీకి
# ఆప్ హామీ
సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సేవలు అందిస్తాం

ఎన్నికల ముందు ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటన



**న్యూఢిల్లీ,డిసెంబర్18తెలుగు వెలుగు :**

ఇప్పటికే అనేక ఉచిత హామీలతో అదరగొడుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్ మరో హామీ గుప్పించారు. వచ్చే ఏడాది ఢిలీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆప్ కీలక హామీ ప్రకటించింది. ఢిలీలోని సీనియర్ సిటిజన్లు అందరికి అన్ని ప్రభుత్వ,

వివరాలు 2లో

## రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన
# ప్రభుత్వ పెద్దలు
దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన




➤అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు ➤ఆదానీ అవినీతికి మోడీ ముసుగు ➤ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే ➤అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా ➤హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా ➤ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు

**హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**

భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపూర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది.

వివరాలు 2లో

# ధరణి స్థానంలో భూ భారతి
ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు



● ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు ● ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం ● అన్ని వర్గాలతో చర్చలు..సలహాలతో కొత్త చట్టం ● వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు ● గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం ● అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం ● గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి

**హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**

ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే భూభారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని.. ప్రజాసమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

వివరాలు 12లో

## రాజ్యాంగ వ్యతిరేక
# పార్టీ కాంగ్రెస్



కలలో కూడా అంబేడ్కర్?ను అవమానించని పార్టీ మాది

కావాలనే వ్యాఖ్యలపై కాంగ్రెస్ దుష్ప్రచారం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టత

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18తెలుగు వెలుగు :**

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్?పై తాను అనుచిత వ్యాఖ్యలు చేశానంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు కేంద్ర హోంమంత్రి అమిత్? షా . కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఎదురుదాడికి దిగారు. అంతేకాకుండా కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ విలువలను ఉల్లంఘించారని ఆరోపించారు. పార్లమెంట్?లో అంబేద్కర్? గురించి తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించదని, ఆయనను ఎప్పటికీ, కనీసం కలలోనూ అవమానించనలేని పార్టీ నుంచి వచ్చినట్లు పేర్కొన్నారు.

వివరాలు 2లో

# దమ్ముంటే ఫార్ములా-ఈ రేసింగ్‌పై శాసన సభలో చర్చ పెట్టండి..
నేను రెడీ.. : కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

వివరాలు 2లో

## ధరిణి పేరుతో భారీగా
# భూదందా బదలాయింపు
భూమాయతో కాళేశ్వరంను మించిన అవినీతి

భూముల మాయపై ఫోరెన్సిక్ ఆడిట్

డిప్యూటి సిం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**

తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో పెద్దఎత్తున భూ బదలాయింపు దందా జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు.

వివరాలు 2లో

## మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం
# తప్పుడు లెక్కలు
పదేళ్ల పాలనలో ఏనాడూ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలే

బ్యాంకుల ముందు మోకరిల్లుతున్న సీఎం రేవంత్ : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో

వివరాలు 2లో

## అసెంబ్లీ ముందు డ్రంకన్‌డ్రైవ్
# టెస్టులు పెట్టాలి
హరీశ్‌రావు



**హైదరాబాద్,డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## జమిలితో పాటు..మరిన్ని సంస్కరణలు

# అవశ్యం !

రాజకీయ సంస్కరణల విషయంలో అన్ని పార్టీలదీ ఒకటే దారి. తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకుంటున్నారు. అన్నీ ఒకే తాను ముక్కలు గనక వాటి గురించి అంతా తలూపుతున్నారు. ఇప్పుడు జమిలి ఎన్నికల విషయంలో రాజీపడ్డట్లు కనిపించినా అందరికీ అవసరమే. కాకపోతే తరచూ ఎన్నికలను రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, అధికారం పొందేందుకు మాత్రమే వాటి తాపత్రయం తప్ప..ప్రజలపై ప్రేమతో కాదు. ఇకపోతే జమిలితో పాటు అనేక సంస్కరణలు తేవాల్సి ఉంది. ప్రధానంగా రాజ్యాంగం,దేశంపై అవగాహన లేని క్రిమినల్ చరిత్ర ఉన్నవారు కూడా రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. వీరిని ఎన్నికలకు దూరం పెట్టగలగాలి. చదువు సంధ్యలు లేకుండా ఏకంగా పార్లమెంటులో అడుగుపెడుతున్నారు. అలాగే ఒకటికి మించి రెండుమూడు చోట్ల పోటీ చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలి. ఎందుకంటే కనీసం మూడుచోట్ల లేదా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీంతో గెలిచాక ఒకటి వదులుకున్నా, దాని ఖర్చు ప్రజలపై పడుతోంది. ఇలా పోటీ చేసి, రాజీనామా చేస్తే ఆ ఖర్చును వ్యక్తి లేదా, పార్టీ భరించేలా నిబంధన పెట్టాలి. లేదా అలాంటి వెసలుబాటు లేకుండా చేయాలి. మరో విషయం ఏమంటే ఎమ్మెల్యేలు,ఎంపిల జీతభత్యాలు, పెన్షన్లను రద్దు చేయాలి. వారికి ఇచ్చే భత్యాలు కూడా లెక్కకు మించి ఉంటున్నాయి. ఈ జమిలి ఎన్నికల సంస్కరణలోనే వీటిని చేర్చాలి. అప్పుడే రాజకీయ సంస్కరణకు అర్థం ఉంటుది. జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు. కనక దేశాభివృద్ధికి దోహద పడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. ఇది ముమ్మాటికీ నిజం. తరచూ ఎన్నికల వల్ల ఖజానా గుల్ల కావడంతో పాటు, ప్రజలను సమస్యల నుంచి తప్పిస్తున్నారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియ సరళతరం కానుంది. ఓ రకంగా చెప్పాలంటే అది అభివృద్ధికి మరింత ఊతమిస్తుంది. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు తప్ప..తమ హయాంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. అందుకే ప్రజలు తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో ఇంకా అనేక ప్రతిపాదనలను జోడించి రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. సమిలి కార్యరూపం దాలిస్తే..ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది. ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయడంలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలి. అయితే జమిలి ఒక్కటే పరిష్కారం కాదు. తరచూ ఎన్నికల నిరోధంతో పాటు, రాజకీయ పార్టీల పెత్తనానికి కళ్లెం వేయగలిగేలా చూడాలి. ప్రజాధనం వృధాను అరికట్టగలగాలి. ఈ క్రమంలో దేశంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చకు తెరపడింది. ఎట్టకేలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఒకే దేశం – ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టారు. అంతకుముందు ఈ రెండు బిల్లులకు డిసెంబర్ 12న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఈ బిల్లును డిసెంబర్ 17న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు అమలయ్యాక ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే ఆ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చాలా మందిలో మెదులుతోన్న ప్రశ్న.రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయిన తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా పని

చేస్తుందనేది ఆ ప్రశ్నలలో ఒకటి. ఈ బిల్లు అమలు తర్వాత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే, ఏం చేయాలి అన్న విషయాన్ని చర్చించాలి. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో అనేక రకాల నిబంధనలు రూపొందించారు. అవిశ్వాస తీర్మానం వల్లనో, లేదా మరేదైనా కారణంతోనో ప్రభుత్వం పడిపోతే.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తారనే నిబంధన కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, ఆ సమయంలో ఆ రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కొత్త అసెంబ్లీ పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా ఎన్నికల నిర్వహణకు ముందు అవసరమైన అన్ని అవసరాలను పూర్తి చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ను బిల్లులో ఆదేశించింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఎన్నికల సంఘం కూడా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని బిల్లులో వివరంగా తెలిపింది. బిల్లులో తెలిపిన నిబంధన ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీని మధ్యలోనే రద్దు చేయాల్సి వస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. బిల్లులో ఆర్టికల్ 82 (ఎ), 172, 327లను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన 82 (ఎ)లో ఉంది. ఇది కాకుండా, 83లో పార్లమెంటు సభల పదవీకాలానికి సంబంధించిన నిబంధన కూడా ఉంది. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని కూడా చట్టంలో పేర్కొన్నారు. అయితే 2029 లోక్‌సభ ఎన్నికలు మునుపటిలా నిర్వహించనున్నారు. ఆ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలులోకి వస్తుందని తెలుస్తోంది. ఈ బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో బిల్లుపై చర్చలో జేపీసీకి అభ్యంతరం లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయడంతో దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించారు. సమిలితో పాటు పైన ప్రస్తావించిన అనేక అంశాలను చట్టంలో పొందుపరిస్తేనే బిజెపి చిత్తశుద్ధి చాటుకోగలదు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఇందుకోసం పట్టబట్టాల్సి ఉంది.

## రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన

# ప్రభుత్వ పెద్దలు

మొదటి పేజీ తరువాయి

ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సై అంటే అసెంబ్లీలో ఆదానీ అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు.అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీపీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై

# కాంగ్రెస్ భగ్గు

మొదటి పేజీ తరువాయి

అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. హోం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు అశోక చక్రాన్ని వ్యతిరేకించారని మరోసారి రుజువైంది. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని తొలిరోజు నుండే అమలు చేయాలని సంఘ్‌పరివార్ భావిస్తోందని అన్నారు. 'నాలాంటి కోట్లాది మంది ప్రజలకు అంబేద్కర్ భగవంతుడి కంటే తక్కువేమీ కాదు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు , పేదలకు ఆయన ఎప్పటికీ గొప్పవాడేనని బిజెపి నేతలు అర్థం చేసుకోవాలి' ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. మంగళవారం రాజ్యసభలో చర్చ నేపథ్యంలో అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతోన్న సంగతి తెలిసిందే. హోంమంత్రి వ్యాఖ్యలను విపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అంబేద్కర్ చిత్రాలు ప్రదర్శిస్తూ పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపీలు నిరసన తెలిపారు. అలాగే అమిత్ షా రాజీనామాను డిమాండ్ చేశాయి. ఆ నిరసనల్లో రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు.

## దమ్ముంటే ఫార్ములా-ఈ రేసింగ్‌పై శాసన సభలో చర్చ పెట్టండి..

మొదటి పేజీ తరువాయి

దమ్ముంటే ఫార్ములా ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా–ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.

## రాజ్యాంగ వ్యతిరేక

# పార్టీ కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ఢిలీలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈమేరకు స్పష్టత ఇచ్చారు.'కాంగ్రెస్ రాజ్యాంగ వ్యతిరేక పార్టీ. ఆయనకు భారతరత్న ఇవ్వలేదు. కేంద్రంలో బీజేపీ మద్దతు ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరణానంతరం ఆయనకు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్ ఏనాడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్‌ను ఎంతో గౌరవించింది. ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా ఉన్న నా ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో ఉంది. కలలో కూడా అంబేద్కర్ ఆలోచలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి వచ్చా. ఎమర్జెన్సీ విధించడం ద్వారా రాజ్యాంగ విలువలను ఉల్లఘించింది. ఆ వాస్తవాలన్నీ బయటకు రాగానే కాంగ్రెస్ తన పాత ట్రిక్కులను ఉపయోగించి వాస్తవాలను వక్రీకరిస్తుంది' అని అమిత్? షా మండిపడ్డారు.

## ధరిణి పేరుతో భారీగా

# భూదందా బదలాయింపు

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని భట్టి ధ్వజమెత్తారు. సుమారు రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయని ఉపముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ భూ దందాతో పోల్చితే కాళేశ్వరం వ్యవహారం చిన్న విషయమని ఆయన చెప్పారు. వ్యక్తిగత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారని, పార్ట్–బి భూములన్ని సక్రమం చేసుకున్నారని భట్టి ఆరోపించారు. దీని మొత్తాన్ని ఫోరెన్సిక్ ఆడిట్ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. హైదారాబాద్ పరిధిలోనే ఇలాంటి భూములు సుమారు 15 వేల ఎకరాలు ఉంటాయని అంచనా వేస్తున్నామని, అంత కంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పార్ట్–బిలో భూమి అనుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేన్ చేశారని, ఆ తర్వాత వారు ఇంకొకరి పేరు మీద మ్యూటేషన్ చేశారని, ఇలా పెద్ద దందా జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల గురించి అడిగేవారు లేరని.. ఇనాం, ఎండోన్మెంట్, వక్ఫ్, అవెక్యు భూములన్నీ లూటీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల యజమానులు దేశంలో లేరని, వారంతా పాకిస్థాన్ వెళ్లారని, ఎవ్వరూ అబ్జెక్షన్ చెప్పకపోవడంతో అధికారులు సైతం సహకరించారని భట్టి ఆరోపించారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద బదలాయింపు అయిందని ఆయన చెప్పారు. అదంతా ఇప్పుడు వాళ్ల హక్కు అయ్యిందని, ప్రభుత్వం ఎన్వోసీ ఇచ్చింది కాబట్టి భూమి వాళ్లదేనని చెప్పారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్ని నిజాలూ నిగ్గు తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క చెప్పారు.

## మరో ఉచిత హామీకి

# ఆప్ హామీ

మొదటి పేజీ తరువాయి

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. మరోసారి ఆప్ అధికారంలోకి వస్తే 60 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఉచిత వైద్యం అందించేలా 'సంజీవని యోజన' అమలు చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ తెలిపారు. 'వయో వృద్ధుల సంరక్షణ మా బాధ్యత. మీరెంతో కష్టపడి పనిచేసి దేశాన్ని ముందుకు తీసుకొచ్చారు' అన్నారు. సీనియర్ సిటిజన్లు అనారోగ్యానికి గురైతే వారి చికిత్సకు అయ్యే ఖర్చుకు గరిష్ఠ పరిమితి ఏమీ ఉండదని కేజీవ్రాల్ తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ పక్రియ మొదల వుతుందని.. ఆప్ కార్యకర్తలే ఇళ్లకు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే.. ఈ ఉచిత చికిత్స విధానాన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు, ఢిలీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ వారంలోనే సమావేశం నిర్వహించనుంది. ఈ క్రమంలో త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆప్ 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆప్ చీఫ్ కేజీవ్రాల్ న్యూఢిలీ నుంచి పోటీ చేయనున్నారు.. సీఎం ఆతిశీ కల్కాజీ సీటు నుంచి బరిలో నిలవనున్నారు.

## మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం

# తప్పుడు లెక్కలు

మొదటి పేజీ తరువాయి

రుణం కోసం ఏనాడూ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఈ మేరకు మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కల్వకుంట్ల కవిత కీలక విషయాలను బయటపెట్టారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల నుంచి భూములు లాక్కొని ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టి రియల్ ఎస్టేట్ చేయాలని అనుకుంటున్నారని కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ మేరకు ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబర్ 19వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందని అన్నారు. ఆ ప్రతిపాదనల్లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అని స్పష్టంగా రాసి ఉందని తెలిపారు. కానీ మంత్రి శ్రీధర్‌బాబు మాత్రం మూసీ ప్రాజెక్టు కాదు.. మురుగునీటి శుద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణాన్ని కోరామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రుణం కోసం ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను, హైదరాబాద్‌ను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకు ముందు రేవంత్ రెడ్డి మోకరిల్లుతున్నారని ధ్వజమెత్తారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల నుంచి భూములు లాక్కొని ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెట్టి రియల్ ఎస్టేట్ చేయాలని అనుకుంటున్నారని స్పష్టం చేశారు. "ప్రపంచ బ్యాంకుకు కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 19న ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ప్రతిపాదనల్లో స్పష్టంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు అని స్పష్టం రాసుంది. కానీ మంత్రి శ్రీధర్ బాబు మాత్రం మూసీ ప్రాజెక్టు కాదు మరుగునీటి శుద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణాన్ని కోరామని తప్పుడు విషయం చెప్పారు. రియల్ ఎస్టేట్, ల్యాండ్ పూలింగ్ చేసి పెద్ద పెద్ద భవంతులు కడుతామని ప్రతిపాదనల్లో స్పష్టంగా పేర్కొంది. డీపీఆర్ లు ఉన్నాయని ప్రపంచ బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. కానీ ప్రభుత్వం మాత్రం శాసన మండలిలో డీపీఆర్ లు లేవని చెప్పింది. డీపీఆర్ తయారు కాలేదని డిసెంబరు 17న చెప్పిన ప్రభుత్వం డీపీఆర్ ఉందని ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబరు 19న తెలియజేసింది. అంతేకాకుండా, ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపిన తర్వాత అక్టోబరులో డీపీఆర్ తయారీకి కాన్సార్షియంను ప్రభుత్వం నియమించింది." అని వెల్లడించారు.

## అసెంబ్లీ ముందు డ్రంకన్‌డ్రైవ్

# టెస్టులు పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి.. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు సూచించారు.

# భూ కబ్జాలపై గ్రీవెన్స్ లో పలువురు బాధితులు ఫిర్యాదు న్యాయం చేయాలంటూ విన్నపం వినతులు స్వీకరించిన

## ఎమ్మెల్సీ బీటీ నాయుడు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏలూరు జిల్లా ఏలూరుకు చెందిన గోనుగుంట్ల వెంకటేశ్వర్లు నేడు గ్రీవెన్స్ లో వాపోతూ.. బాపట్ల మండలం కొండు బొట్లకు చెందిన గల్లా కోటేశ్వరరావు సుభాష్ లిక్కర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను స్థాపించి లిక్కర్ డిస్ట్రిబ్యూషన్ కొరకు తమ నుండి రూ. 30 లక్షలు తీసుకొని మోసం చేశాడని.. తిరిగి డబ్బులు అడుగుతుంటే తమపైనే దౌర్జన్యం చేస్తున్నాడని.. ఆ డబ్బులు వడ్డీకి తెచ్చి ఇచ్చామని.. వడ్డీలు కట్టుకోలేక కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని తమకు అతని నుండి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడుకి అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం కమ్మపల్లెకు చెందిన కొల్లి నాగయ్య విజ్ఞప్తి చేస్తూ.. తాను బ్రతుకుదెరువుకోసం కువైట్ కు వెళ్లగా తన స్థలాన్ని కబ్జాచేసేందుకు వైసీపీ రౌడీలు కొవూరి రెడెయ్య, కొవూరి సుబ్బయ్య, కోవూరి శ్రీనివాసులు యత్నిస్తున్నారని.. దయ చేసి తమ స్థలానికి సర్వే చేసి తమ స్థలం తమకు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన రామచంద్ర విజ్ఞప్తి చేస్తూ. తన పేరున గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని.. ఈ కబ్జాపై అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన బోయపాటి వెంకట రామయ్య విజ్ఞప్తి చేస్తూ.. పొదిలి మండలం కాటూరి పాలెం గ్రామంలో తన జేజినాయ కొనుగోలు చేసిన పొలం తమ పేరుపై ఎక్కించమంటే వీఆర్వో శ్రీను రూ. 1,20,000 లంచం డిమాండ్ చేశాడని.. తాను అంధుడినని తాను అంత డబ్బులు చెల్లించుకోలేనని చెబితే కాటూరి శ్రీను, కాటూరి వెంకటేశ్వర్లు, కాటూరి వెంకట నరసయ్యల వద్ద డబ్బులు తీసుకొని తమ పొలానికి వారికి అక్రమంగా పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామానికి చెందిన శివలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త రామాంజనేయులు పొలం పనుల నిమిత్తం వెళుతుంటే డి. రాజ్ కుమార్ అనే వ్యక్తి దాడి చేశాడని.. అతని నుండి తమ కుటుంబానికి ప్రాణ హాణి ఉందని.. అతను ఆడవారిపట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని.. అతని అరాచకాలపై విచారించి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తాము సాగు చేసుకుంటున్న భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వమని అడిగితే వీఆర్వో సురేష్ రూ. 50 వేలు లంచం డిమాండ్ చేశాడని.. అతను అడిగిన డబ్బులు ఇవ్వలేదని తమ స్వాధీనంలో ఉండి సాగు చేసుకుంటున్న భూమిని అక్రమంగా జగనన్న ఇళ్ల స్థలాలకు కేటాయించారని.. దాంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన సయ్యద్





బషీర్ బాషా, ఎన్. ప్రసాద్ రెడ్డి, సి. ప్రభావతిలు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని అన్యాయంగా అక్రమించుకున్నారని.. దానిపై కోర్టుకు వెళ్లగా కోర్టు తమకే తీర్పు ఇచ్చిందని.. అయినా మున్సిపల్ కమిషనర్ అక్రమార్కులకు కొమ్ము కాస్తూ తమను పట్టించుకోవడంలేదని వారు గ్రీవెన్స్ లో నేతల ముందు వాపోయారు.

# వేతన సవరణ కమిటీ నివేదికను వెంటనే అందచేయాలి.

## టి జి ఓ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

వేతన సవరణ కమిటీ ఏర్పడి సంవత్సరం దాటిందని ,నివేదికను వెంటనే ప్రభుత్వానికి అందచేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కోరింది. ఈ మేరకు టి జి ఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో ఉద్యోగుల బృందం పిఆర్సీ చైర్మన్ శివశంకర్ ను కలసి తన ప్రాతినిద్యాన్ని అందచేసింది. జి ఓ 159 ద్వారా అక్టోబర్ 2,2023 లో శివశంకర్ రిటైర్డ్ ఐ ఏ యస్ అధికారి శివశంకర్ చైర్మన్ గా ఏర్పడిన వేతన సవరణ కమిటీ మొదటి ఆరు నెలలు అన్ని ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరిపి ప్రతిపాదనలను స్వీకరించి ,నమోదు చేసుకుందని టి జి ఓ తెలిపింది. గౌరవ ముఖ్యమంత్రి ఏప్రిల్ 2025 నుండి వేతన సవరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, త్వరగా నివేదికను అందచేస్తే ప్రభుత్వం అద్యయనం చేసి అమలు చేయడానికి వీలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వానికి అందచేసే ముందు పి ఆర్ సి నివేదికలో పలు అంశాలను పరిగణించి ,పొందుపరచి ప్రభుత్వానికి అందించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు. 1 -1-2023 ,1-7-2023,1-1-2024,1-7-2024 వరకు పెండింగ్ లో నాలుగు కరువు భత్యాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉందని తెలిపారు. వీటిలో 1-1-2023 మరియు 1-7-2023 న ఇవ్వాల్సిన రెండు కరువు భత్యాలను వేతన స్థిరీకరణలో విలీనం చేసి,మూల వేతనముకు 40% ఫిట్ మెంట్ ను కలిపి పిఆర్సీ అమలు చేయడానికి అనువుగా సిఫారసు చేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 16 సంవత్సరాల 11 నెలలు అనగా 3 వేతన సవరణ కాలాలను,తెలంగాణ లో (2) సంవత్సరాల ,7 నెలల కాలాన్ని ఉద్యోగ వర్గాలు తమకు న్యాయంగా రావాల్సిన సహజహక్కు కోల్పోయారని గుర్తు చేసారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం,టోకు ,వినియోగ ధరల సూచీ,వైద్య విద్య ఖర్చులతో ప్రభుత్వ ఉద్యోగులు సంక్షోభానికి లోనవుతున్నారు. గృహ,విద్యా రుణాల



వాయిదాల చెల్లింపులో ఇక్కట్ల పాలవుతున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం,తీసుకుంటున్న వేతనానికి తీవ్ర వ్యత్యాసం సతమవుతున్నారని ,నెలకు కనీసంగా 20 వేల రూపాయలను అదనపు భారంకు ఉద్యోగులు లోనవుతున్నారని తెలిపారు. ఇప్పటికే పి ఆర్ సి కమిటీ తన సిఫార్సుల అందచేతలో 18 నెలలు జాప్యం జరిగిందని ,ఇక ఏ మాత్రం ఆలస్యం లేకుండా ప్రభుత్వానికి అందచేయాలని కోరారు. శివశంకర్ ను కలసిన బృందంలో టీజీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,సహ అధ్యక్ష్యుడు బి. శ్యామ్,ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు,సంయుక్త కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి.యం పి డి ఓ ల సంఘ అధ్యక్ష్య కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,మరిపల్లి ,రంగారెడ్డి టి జి ఓ అధ్యక్ష్యుడు డాక్టర్ రామారావు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమలుకానీ హామీలిచ్చి ఆటో కార్మికుల ఓట్లు

# దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -ఆటో కార్మికులకు అండదండగా నిలుస్తా

### -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం(బి.ఆర్.ఎస్.కె.వి)

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 18 తెలుగు వెలుగు న్యూస్**

ఆటో యూనియన్ కార్మికులు ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నారు. రేవంత్ రెడ్డి ఆటో యూనియన్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని ప్రతి కార్మికునికి సంవత్సరానికి 12000రూపాయలు అందిస్తానని,పిల్లల చదువుల కోసం ప్రత్యేక స్కీమ్ ల ద్వారా ఉన్నత విద్య కల్పిస్తామని, ఇండ్లు లేని కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని హామీలు ఇచ్చి గాలికి వదిలేశారు అని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ప్రభుత్వం ఫ్రీ బస్సులు పెట్టీ తమ బతుకులు బజారుపాలు జేశారని వాపోయారు. ఈ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించి ఇచ్చిన హామీలు అమలు చేయాలని హితబోధ చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని కలసి తమకు ఆర్.టి.ఓ, పోలీస్,ఆర్.టి.సి అధికారుల నుండి వేధింపులు అధిక మయినాయని మాకు సహకరించి అధికారులతో మాట్లాడలని విజ్ఞప్తి చేయగా స్పందించిన మాజీ మంత్రి మీకు అండ దండగా ఉంటానని ప్రతి విషయములో ఖచ్చితంగా సహకరిస్తానని అధికారులతో మాట్లాడి మీకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్





అధ్యక్షులు ప్రేమ్ నాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె.రవి,గంధం.పరంజ్యోతి, ఇమ్రాన్, సూర్యవంశపు.గిరి, చిట్యాల. రాము సునీల్ వాల్మీకి, ముద్దుసార్, ఆలీమ్మ, రామస్వామి, తోట.శ్రీనుతో పాటు ఆటోయూనియన్ అధ్యక్షులు తాత రాములు, ప్రధాన కార్యదర్శి జంగిడి వెంకటయ్య ,యాదయ్య,అనిల్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కురుమయ్య గారి దేవేందర్రావు వర్ధంతి వేడుకలు...

### వర్ధంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసిన

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి ప్రాంతానికి చెందిన దివంగత నేత కుర్మయ్యగారి దేవేందర్ రావు 10'వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కూకట్పల్లి కే డి ఆర్ సర్కిల్ లోని దేవేందర్రావు విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని కుర్మయ్య గారి దేవేందర్రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కే. సుదర్శన్ రావు,టీ.కృష్ణ రావు, సంజీవరావు, రాజశేఖర్ రావు, ఆనంద్ రావు, పి.దుర్గాప్రసాదరావు,సురేష్ రావు, దేవేందర్ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

### రాష్ట్రాల హక్కులు హరించి వేస్తుంది

### సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

### సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

జమిలి ఎన్నక లు పూర్తి రాజ్యాంగ విరుద్ధం అని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. నేడు ఆత్మకూరు గ్రామం లో ఇంటింటికి సిపిఎం పేరుతో విరాళం సేకరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టటం వలన కేంద్రం రాష్ట్రాల హక్కులు హరించి వేస్తుందని అన్నారు. ఫెడరలిజంతో సహా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' లక్ష్యంగా రూపొందించిన వివాదాస్పద రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయని అన్నారు. ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని, ప్రజాస్వామ్య స్వరూపం, సమాఖ్య వాదంపై దాడి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలంను,ఎలా కేంద్ర పదవీకాలంలోకి మార్చుతారని ప్రశ్నించరు. సంగారెడ్డి లో సీపీఎం జనవరి 25 నుండి 28 వరకు జరిగే రాష్ట్ర మహాసభల కోసం మెగా ఇంటింటా విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మహాసభల ప్రచారంలో ప్రజల్లో మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. మహాసభకు సీపీఎం జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. సీపీఎం మండలం కార్యదర్శి ప్రవీణ్ నాయకులు అనిల్ మల్లేష్ పుష్పమ్మ ప్రసాద్ శ్రీనివాస్ మోహన్ పాండురంగం మోహన్ చారి తదితరులు పాల్గొన్నారు.




# కన్ను పడిందా కాజేయడం పక్కా-పార్కింగ్ కారే టార్గెట్

### జాతీయ రహదారిపై దోపిడీ..కారులో నిద్రిస్తున్న వారిని?

**తెలుగు వెలుగు పెబ్బేరు**

ఆగి ఉన్న కారే వాళ్ల టార్గెట్. అరుణాచల ప్రదేశ్ అరుణాచలఆలయం దర్శనానికి వెళ్లి వస్తు విశ్రాంతి కొరకు కారు పార్కు చేసి కారు లోపల నిద్రించారు, అంతే సంగతి. ఆ కేటుగాళ్లకు కన్ను పడిందంటే చాలు కారు లో ఉన్నది ఎవరైనా సరే,ఏ వస్తువులైన సరే మటుమాయం కావాల్సిందేనా..కారులో ప్రయాణించు వారిని ఓ కంట కనిపెడుతూ అనుమానం రాకుండా కారు అద్దాలు పగలగొట్టి కారులో నిద్రిస్తున్న 6 మంది వ్యక్తులపై దాడి చేస్తూ అందులో మహిళల మెడలో ఉన్న14తులాల బంగారాన్ని గుర్తి తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కుజాన్ గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు అరుణాచలం తీర్థయాత్రకు వెళ్లి తిరిగి ప్రయాణం విశ్రాంతి కొరకు మాడల్ స్కూల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో విశ్రాంతి కొరకు వారు కారు అపి నిద్రిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వారి కారు అద్దాలు పగలగొట్టి వాళ్లపై దాడి చేసి అందులో ఉన్న ముగ్గురు మహిళ మెడలో బంగారు గొలుసులు లాక్కున్నారు. కారులో ఉన్న సంతోష్,శ్రీకాంత్,ప్రణీత్ తిరగబడడంతో వారు పారిపోయినట్లు వారు వెంటనే పోలీసులకు సమాచారం అందడంతో గాయపడిన బాధితులను మహబూబ్నగర్ ఆసుపత్రికితరలించినట్లు సమాచారం..సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం తో వేలిముద్రల సేకరణ చేసి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. వారి వెంట వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు, కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,శ్రీరంగాపూర్ ఎస్ఐ రామకృష్ణ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.





## సామాజిక ఉద్యమకారుడు జాతీయ సేవారత్న అవార్డ్ గ్రహీత కోటగల్ల శివరామకృష్ణ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం....

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 28న)

సంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చెందిన కోటగల్ల శివరామకృష్ణ కు ఈనెల 28న సికింద్రాబాద్, ముషీరాబాద్ లోని, సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, ఆకుల మహేందర్ చారిటబుల్ ట్రస్ట్, సూర్తి సకల కళావేదిక ఆధ్వర్యంలో ప్రముఖులచే గౌరవ డాక్టరేట్ ను అందించడం జరుగుతుందని. సంస్థ నిర్వాహకులు లయన్, డాక్టర్, ఆకుల రమేష్ తెలిపారు. కోటగల్ల శివరామకృష్ణ చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ను ఇవ్వడం జరుగుతుందని రమేష్ తెలిపారు. సామాజిక సేవ కార్యక్రమలు, సంగారెడ్డి జిల్లాలో వ్యవహరిస్తున్నారు. %వీ=ూా% లో , యువ సేన సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా పనిచేశారు %దీ=ూా% పార్టీ లో కీలక యువ నాయకుడు గా మరియు సునితమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా పనిచేస్తున్నారు. సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్లు ను కోటగల్ల శివరామకృష్ణ క అందజేయడం జరుగుతుందని. ఆకుల రమేష్ తెలిపారు.....






## అదానీ ఆర్థిక అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్..

నీలం మధు ముదిరాజ్

తెలుగు వెలుగు ప్రతినిధి భవాని రమేష్ పటాన్చెరు 2024 డిసెంబర్ 18

టీపీసీసీ, సీఎం రేవంత్, ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమం..వెంటనే అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలి అని పెద్దఎత్తున్న కదిలిన కాంగ్రెస్ శ్రేణులు..హాజరైన నీలం మధు ముదిరాజ్..వందల వాహనాలతో భారీ ర్యాలీ గా చిట్కుల్ నుండి వెళ్లిన నీలం మధు..బుధవారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి వంద వాహనాలతో భారీ ర్యాలీగా చిట్కుల్ నుండి వెళ్లి హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్..అమెరికా లో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీసాయి. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విద్వంసాలపై మోదీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని బిజెపి ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..



## సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సందర్శన.

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బేరక్స్, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులోఉన్నసదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బేరక్లు క్షుణ్ణంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. మరియు తిరిగి ఖైదీలతో వారికి సహాయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయా, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసంవన్టేకూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగినది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగినది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం .

హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారి ఆద్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బారి ఎత్తున నాయకుల కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారితో నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, %చీూఖ×% నాయకులు, %×చీూఖజ% నాయకులు బారి ఎత్తున్న పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన

పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 18

నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని జాంబికుంట గ్రామానికి చెందిన జయరాం రెడ్డి గారి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను 60000 వేలు రూపాయలు మరియు యు.సత్యయ్య గారికి 36000 వేలు రూపాయలు మరియు కల్హేర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామానికి చెందిన పండరి గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 60000 వేలు రూపాయలు చెక్కును డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులను అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితో పాటు రఘుపతి రెడ్డి, నరసింహారెడ్డి,రవి,జ్ఞాన్ రెడ్డి, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు





## సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి మరియు అటెండెన్స్ సర్టిఫికేట్లు అందించాలి

సంబంధిత అధికారులకు టి పి టి ఎఫ్ జిల్లా నాయకుల ప్రాతినిధ్యం

సెలవు రోజుల్లో సర్వే నిర్వహించినందున వాటికి సమానంగా సి,సి,ఎల్ ఇవ్వాలి

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

సమగ్ర కుటుంబ సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యునరేషన్ అలస్యమౌతుండడంతో ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు %ఢూఖీ% జిల్లా నాయకులు స్పందించి సర్వే పూర్తి చేసి 20 రోజులు దాటినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ అందడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని అలాగే అటెండెన్స్ సర్టిఫికేట్లు ఇవ్వాలని %వీూణూ% లకు ఆదేశాలు జారీ చేయాలని సంబంధిత అధికారులైన జిల్లా పాలనా అధికారి పరమేశం గారికి మరియు %జూూ% బాల శౌరి గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా %ూూూ% గారు మరియు %జూూ% గారు సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయుల బ్యాంక్ ఖాతా వివరాలు త్వరగా సేకరించి పంపుటకు మరియు హాజరు ధ్రువపత్రాలు అందచేయుటకు %వీూణూ% లకు ఆదేశాలు జారీ చేస్తామని త్వరలో రెమ్యునరేషన్ ఉపాధ్యాయుల అకౌంట్లలో జమచేసే ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమ శేఖర్, అనుముల రాంచందర్ లతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు నాజర్ పటేల్, రాష్ట్ర బాధ్యులు కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సంజీవయ్య, కమ్రొద్దీన్, జిల్లా కార్యదర్శి రవీందర్, జగన్నాథం, శ్రీనివాస్ చారి, ప్రవీణ్, సంతోష్ కుమార్, నర్సింలు,వెంకటరాజయ్య, పుందరీకం,రాములు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన కారును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

శంకరంపేట్(ఆ) మండలంలోని టింకటి గ్రామానికి చెందిన మండల వైస్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ స్వర్ణ అంజయ్య గారు నూతన కారు తీసుకున్నందున ఆయన కుమారుడు రాకేష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మాజీ సర్పంచ్లు వెంకన్న, రాజు తదితరులు ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు మాల కులంను బీసీ కులంలో చేర్చాల. నివేదిక సమర్పించిన

-తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి...

తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 18

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ పై బుధవారం ఏకసభ్య కమిషన్ చైర్మన్ మాజీ జడ్జి షామీమ్ అక్తర్ కి మాల కులస్తులను బీసీలలో చేర్చాలని నివేదిక ఇవ్వడం జరిగింది అనంతరం టిపిసిసి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో 59 షెడ్యూల్ కులాలను వారి వారి సంఖ్యను బట్టి రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుని ఇచ్చారు, కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుండి తొలగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా రాశారు కావున తెలంగాణ రాష్ట్రంలో మాల కులస్తులు ఆర్థికంగా,రాజకీయంగా,ఉద్యోగపరంగా, అభివృద్ధి చెందారు కాబట్టి వారిని షెడ్యూల్ ఎస్సీ కులం నుండి తొలగించి బీసీ కులంలో చేర్చాలని ఎస్సి రిజర్వేషన్ అమలుకై ఏకసభ్య కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జడ్జి షమీమ్ అక్తర్ కి ఒక నివేదిక సమర్పించారు, మాల కులస్తులు తెలంగాణ రాష్ట్రంలో వాళ్ల సంఖ్య తక్కువ ఉన్న కూడా ఉద్యోగపరంగా, ఆర్థికపరంగా, రాజకీయపరంగా, మాదిగలను అణచివేస్తూ మాదిగల హక్కులను అనేక కుట్రలతో దోపిడీ చేస్తున్నారు మాల కులస్తులు గత ఎన్నో ఏళ్లుగా ప్రతి కమిషన్ కు అడ్డుపడుతూ చివరికి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కూడా వ్యతిరేకిస్తున్నారు. ఎస్సీ కులంలో 59 కులాలకు సంబంధించిన ప్రతి చిన్న కులానికి న్యాయం జరగాలని ఎవరి వాట వారికి దక్కాలని అందుకే ఏబిసిడి వర్గీకరణ జరగాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి గా కోరారు, తనతో పాటు కదిరే రమేష్,తునికి వసంత్, ఎర్ర ఆదిత్య, అనిల్,జీడి సదానందం తదితరులు పాల్గొన్నారు.



## అదానీ ఆర్థిక అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్..

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

టీపీసీసీ, సీఎం రేవంత్,ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమం..వెంటనే అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలి అని పెద్దఎత్తున్న కదిలిన కాంగ్రెస్ శ్రేణులు..హాజరైన నీలం మధు ముదిరాజ్..వందల వాహనాలతో భారీ ర్యాలీ గా చిట్కుల్ నుండి వెళ్లిన నీలం మధు..బుధవారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి వంద వాహనాలతో భారీ ర్యాలీగా చిట్కుల్ నుండి వెళ్లి హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్..అమెరికా లో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీసాయి. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విద్వంసాలపై మోదీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని బిజెపి ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..





# కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

శంకరంపేట్(ఆ) మండలంలోని బుజరాన్ పల్లి గ్రామానికి చెందిన రాజయ్య గారి జగన్నాథరావు దొర గారి భార్య పుష్పలత మరణించడంతో బుజరాన్ పల్లి లోని వారి సగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ రైతుబంధు సురేష్ గౌడ్ వైస్ ఎంపీపీ రమేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచులు కిషన్ సెట్, గజవాడ నరసింహులు కోషన్ యాదుల, వెంకట్ రెడ్డి, మంగలి రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జూరి విటల్, కమ్మరి రవి చారి, నీరుడి శంకరయ్య, సత్కన్పల్లి సాయిలు, నీరుడు మల్లయ్య తదితరులు ఉన్నారు.



# కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

శంకరంపేట్ (ఆ)మండలంలోని సంగారెడ్డి పేట గ్రామానికి చెందిన శని గారి మల్లయ్య మాజీ విఆర్ఓ గాంధీ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేసుకొని తిరిగి రావడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ రైతుబంధు సురేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ రమేష్ మాజీ సర్పంచులు గజవాడ నరసింహులు, కిషన్ సెట్, మాజీ కోఆప్షన్ యాదుళ్ళ, నాయకులు వెంకట్ రెడ్డి సంగారెడ్డిపేట మాజీ సర్పంచ్ లక్ష్మీ రమేష్, మాజీ ఉపసర్పంచ్ సంగ్రామ్, నాయకులు లోక కిషన్, కురుమ దుర్గయ్య, శనిగరి గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు శనిగరి సాయిలు శనిగరి సామెల్, మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు



# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆటో డ్రైవర్ల వేషధారణలో అసెంబ్లీకి వెళ్లిన

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

### ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ అసెంబ్లీలో వాయిదా తీర్మానం...

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి )

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లు.ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి కుటుంబాలను ఆదుకోవాలని వాయిదా తీర్మానం. ..కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్...



# విద్యార్థినిలు, మహిళలకు ఆకతాయిలు ఎవరైనా వేదిస్తే 1930 కు కాల్ చేయాలి

## శంకర్ పల్లి ఎస్సై సత్యనారాయణ

తెలుగు వెలుగు శంకరపల్లి డిసెంబర్ 18

బుధవారం శంకర్ పల్లి పట్టణంలోని టీఎస్ మోడల్ స్కూల్ లో శంకరపల్లి ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలు మహిళలు భయపడకుండా తమను ఎవరైనా వేదిస్తే పోలీసులకు సమాచార ఇవ్వాలని అన్నారు, పోలీసులకు ఫిర్యాదు చేసిన వారి పేరు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు, అలాగే సెల్ ఫోన్లలో ఇంస్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్బుక్ లాంటి వాటిలలో పరిచయం లేని వ్యక్తులతో చాటింగ్లు చేయవద్దని అన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది జ్యోతి, మమత, శ్రీనివాస్, టీఎస్ మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు






# ఆటో డ్రైవర్లకు మద్దతు తెలియజేస్తూ కాకి డ్రెస్సుల్లో అసెంబ్లీకి వెళ్లిన బి.ఆర్.ఎస్ శ్రేణులు...

## కేటీఆర్ ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఆటోలో ప్రయాణించి అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు...

తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి

అనేక సమస్యలతో అవస్థలు పడుతున్న ఆటో డ్రైవర్లకు అండగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ఎట్టకేలకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లేందుకు అలాగే ఆటో డ్రైవర్ల సమస్యలను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించే దిశగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఖాకి డ్రెస్సులో అసెంబ్లీకి వెళ్లారు. అంతకుముందు అసెంబ్లీ సభ ప్రాంగణంలో బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసిన కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావులు ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు.



# ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి...

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

తెలుగు వెలుగు ప్రతినిధి,కూకట్పల్లి

ప్రజలు తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ మరియు రాంకి పెరల్ మధ్యలో ఉన్న నాలా వద్ద చెత్త పేరుకుపోయి దోమల సమస్య ఎక్కువగా ఉందని చుట్టుప్రక్కల ఉన్న కాలనీ ప్రజలు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సమస్యను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి నాలా వద్ద ఉన్న చెత్తను వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీచేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. చెత్తను వీధుల్లోనూ కాలువలోను చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

భద్రాచలం తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ఈ రోజు హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన,సాంస్కృతిక పండుగ అని అన్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ రోజు ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు నరసింహారావు,కృష్ణారావు,లాల్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# డిబిఎం -17 ఉపకాలువను మరమ్మత్తు చేయండి..

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్18



ఎస్సారెస్పీ, కెనాల్ కింద గల డి .బీ . ఎం-17 ఉపకాలువ పరిధిలో పెద్ద పాపయ్య పల్లి స్మశానం నుండి పెద్ద పాపయ్య పల్లి, హుజురాబాద్,రాంపూర్ ,రంగాపూర్ ,రైతులకు సంబంధించిన అందాల 50 ఎకరాలకు ఈ కాల్వ నుండి నీటిపారకం కలదు. ఈ కాలువ పెద్ద పాపయ్య పల్లి నుండి ప్రారంభమై హుజురాబాద్ పోచమ్మ గుండ్ల కింది వరకు వెళ్లి వాగులో కలుస్తుంది..ఉపకాల్వ కింద ఆయకట్టు రైతులు సంవత్సరానికి రెండు పంటలు పండించుకున్నారు.కానీ గత నాలుగు ఐదు సంవత్సరాల క్రితం నుండి ఇట్టి కాల్వలో నీరు వెళ్లకుండా అడ్డుగా తుంగ గడ్డి ,పిచ్చి చెట్లు ముళ్లపొదలు, విపరీతంగా పూడిక పెరిగిపోయి కాలువ చివర ఉన్నటువంటి రైతులకు నీరు అందకుండా తగాదా లు, ఘర్షణలు పడుతున్నారు.కాల్వ చివరి రైతులు సక్రమంగా నీరు రాక తమ పొలాలను బీడుగా , పడావు పెట్టుకుంటున్నారు. ఇట్టి సమస్యపై గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా దాని పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేసినారు.ప్రస్తుతం రబీ సీజన్లో రైతులందరూ నేడో, రేపో కాలువ నీళ్లు వదులుతారని ,వరి పంట సాగు చేసుకుందామని ఆయకట్టు రైతులు నార్లు పోసుకోవడానికి ఆశగాఎదురుచూస్తున్నారు.కానీ తూము నుంచి వదిలిన నీరు కాల్వ చివరి రైతులకు సరిగ్గా అందకుండా పూడిక ముళ్ళ, చెట్లు పొదలు దట్టంగా పెరిగి, కాల్వ చివరి రైతులకు నీరందకుండా నానా అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించిన అధికారులు,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ , ఎంపీడీవో అధికారి, ఎస్సారెస్పీ సంబంధిత అధికారులు ఇట్టి సమస్య విషయమై చొరవ తీసుకొని కాలువ లోపల ఉన్న పూడిక ముండ్ల చెట్లను తొలగిస్తే రైతులకు ఎంతో మేలు చేసిన వారు అవుతారు..

# సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి..

## బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిది డిసెంబర్ 18

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని ఉద్యోగులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సంఘీభావం తెలిపి, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేసిన భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఈ కార్యక్రమంలో సంగారెడ్డి కౌన్సిలర్ కసిని వాసు, మందుల నాగరాజ్, పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, ద్వారక రవి, తదితరులు పాల్గొన్నారు..




# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో మూడో రోజు విజయవంతంగా కొనసాగుతున్న సీఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీలు

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

. జిల్లా కలెక్టరేట్ లోని బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం లో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లి జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని కోరారు. %ఖూూ% స్విమ్మింగ్ పూల్ లో ఈతల పోటీలను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ, డివైఎస్ఓ కాసిమ్ బేగ్, స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ ప్రారంభించారు అనంతరం ఈతల పోటీలో గెలిచిన స్విమ్మర్స్ కు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ ఖాసీం బేగ్, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్ జావిద్ అలీ, ఎస్ జి ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్య, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కౌన్సిలర్ సోహెల్ అలీ, షర్ఫుద్దీన్, పీడీలు, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.





## అదాని అవినీతి వ్యవహారంపై చలో రాజభవన్ కు తరలిన కూకట్పల్లి కాంగ్రెస్ శ్రేణులు....

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

ఏఐసీసీ చలో రాజభవన్ పిలుపు కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి పాల్గొన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ%శీ% నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నెక్లెస్ రోడ్ లోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు బస్సుల్లో కారుల్లో ద్విచక్రాలపై తరలి వెళ్లారు. ముందుగా మూసాపేటలోని ఇందిరా గాంధీ విగ్రహానికి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జెండా ఊపి బస్సు ర్యాలీని ప్రారంభించారు. నెక్లెస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి జిందాబాద్ రాహుల్ గాంధీ జిందాబాద్, కాంగ్రెస్ జిందాబాద్, అంటూ నినాదాలు చేశారు. మోడీ పాలన తీరును ఎండగడుతూ దేశ ప్రతిష్టను దిగజార్చిన ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడినుండి రాజ్ భవన్ వరకు సీఎం రేవంత్ వెంట బండి రమేష్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాదయాత్రగా వెళ్లారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన

### పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్

**( సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్అన్నారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న గుమ్మడిదల గ్రామానికి చెందిన వీరారెడ్డి, బచ్చుగూడ గ్రామానికి చెందిన కిష్టమ్మ లబ్ధిదారులకు జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.



## లగచర్ల ఘటనలో అరెస్టయిన వారందరికీ బిగ్ రిలీఫ్..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



హైదరాబాద్: లగచర్ల ఘటనలో అరెస్టయిన 24 మందికి భారీ ఊరట లభించింది. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి ఘటనలో అరెస్టయిన నిందితులందరికీ బెయిల్ మంజూరు చేస్తూ నాంపల్లి స్పెషల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితోపాటు సురేశ్ సహా మిగతా నిందితులందరికీ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. పట్నం నరేందర్ రెడ్డి రూ.50 వేలు, మిగతా వారు రూ.20 వేల చొప్పున షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. మూడు నెలలపాటు ప్రతి బుధవారం పోలీసుల ముందు విచారణకు హాజరుకావాలని పట్నం నరేందర్ రెడ్డిని నాంపల్లి కోర్టు ఆదేశించింది..

## ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న చిరుమర్తి రాజు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఏఐసీసీ పిలుపుమేరకు ఆదాని కుంభకోణాలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో భాగంగా రాజ్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు పాల్గొన్నారు. అంతకు ముందు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ను కలసి రాజు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కాంగ్రెస్ సైనికులు దేశ ప్రతిష్టకు పహారా కాయాల్సిన సందర్భం ఇది అన్నారు.



# ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంపై అసెంబ్లీ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సమావేశాల్లో చర్చ జరిపించాలని కోరుతూ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించిన మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు , ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ , మాణిక్ రావు , ప్రశాంత్ రెడ్డి , మల్లారెడ్డి , పల్ల రాజేశ్వర్ రెడ్డి ,కేపి వివేకానంద , సంజయ్ గారు , విజేయుడు గారు, వెంకటేష్ .రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉంది. శాసనసభలో ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంపై చర్చకు అనుమతించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలసి చింత ప్రభాకర్ తెలిపారు...



## సాంబశివ పిరమిడ్ సెంటర్లో జగదీష్ మాస్టర్ వర్ధంతి వేడుకలకు హాజరైన

### - బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

**సంగారెడ్డి జిల్లాతెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండల్ సింగూర్ ప్రాజెక్టుకు సమీపంలో గల సాంబశివ పిరమిడ్ సెంటర్లో పిరమిడ్ మాస్టర్ జగదీష్ వర్ధంతి వేడుకలను పిరమిడ్ మాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ధ్యానం అనేది సర్వస్వం అదే ప్రతి పిరమిడ్ మాస్టర్ను ఏకతాటిపై నడిపిస్తూ సత్య యుగం మార్పుకై నాంది పలుకుతుందని పిరమిడ్ మాస్టర్ జగదీష్ గారి వర్ధంతి వేడుకల సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు తెలియజేశారు. ఈ సందర్భంలో సాంబశివ పిరమిడ్ మాస్టర్ ల సమక్షంలో స్వర్గస్తులైన పిరమిడ్ మాస్టర్ జగదీష్ గారి తండ్రిగారు భీమప్ప గారు శాలువాలతో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కాటేస్తేడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారిని ఘనంగా సన్మానించారు అదేవిధంగా సాంబశివపిరమిడ్ మాస్టర్లను సన్మానిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ జిల్లాల, మండలాల పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

### బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి వాస్తవ్యులు ఆంజనేయులు, కృష్ ల నూతన గృహప్రవేశం సందర్భంగా వారినుతన గృహం నందు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర పార్వతి దేవి కళ్యాణ మహోత్సవ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి పాల్గొని మహాశివలింగాభిషేకం పూజ చేసి వారిని అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సందీప్, యు.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, సతీష్, నర్సింగ్, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్నా

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 18**

నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవరావ్ పేట్ గ్రామ ఆప్తుడు పాడి నారాయణ రెడ్డి కూతురి ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా పాడి నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో నాయకులు నర్సన్న. గోపాల్ మాజీ సర్పంచ్ లు. రవీందర్ రెడ్డి.కిషన్.కిష్టారెడ్డ్. సాయిరెడ్డి.నారాయణ .నాయకులు తదితరులు పాల్గొన్నారు



## 20న జరిగే జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### - తొర్తి అరవింద్, ఉపాధ్యక్షులు, మానకొండూర్ నియోజకవర్గం

**తెలుగు వెలుగు ప్రతినిది కరీంనగర్ 18**



కరీంనగర్ జిల్లాలోని ఉపాధి కార్యాలయం లో జరిగే జాబ్ మేళాను మానకొండూర్ నియోజకవర్గం యువత సద్వినియోగం చేసుకోవాలి అని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20వ తేదీన కరీంనగర్ లోని ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, ఈ మేళా లో హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ సంస్థలో 20 ఫార్మాసిస్ట్, 30 కస్టమర్ సేల్స్ అసోషియేట్, 50 జూనియర్ అసిస్టెంట్, 15 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయని తెలిపారు.ఫార్మాసిస్ట్ పోస్టులకు డిప్లొమా లేదా బీ.ఫార్మసీ, జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోషియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు అని, ఫార్మాసిస్ట్,ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు పెళ్లి కానివారు 18 నుంచి 30 ఏళ్లలోపు, జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోషియేట్ పోస్టులకు 18 నుండి 28 ఏళ్లలోపు వయసు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ధ్రువపత్రాల జీరాక్స్ లతో కాశ్మీర్ గడ్డ లోని ఉపాధి కార్యాలయంలో జరిగే మేళా కు హాజరు అవ్వాలని తెలిపారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన

### మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిది,**

నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చ నర్సింలు ముదిరాజ్ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకకు పోతన్ పల్లి (%=%) గ్రామంలో వారి స్వగృహం వద్ద హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటుగా మండల తాజామాజీ జడ్పీటిసి లక్ష్మిబాయి రవీందర్ నాయక్,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,గ్రామ పార్టీ నాయకులు సాయి రెడ్డి, గోపాల్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, శంకర్, అబ్బు పటేల్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.




## నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ (కార్డన్ అండ్ సర్చ్)..

### సంగారెడ్డి డియస్పి గారి ఆధ్వర్యంలో 100 మంది పోలీసులతో సంగారెడ్డి పట్టణం, నారాయణ రెడ్డి కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ ప్రోగ్రామ్..

### ఒక అనుమానిత వ్యక్తితో పాటు, 42- బైక్స్ మరియు 3- ఆటో లు స్వాదీనం.

### జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

నాడు ఉదయం 4 గంటలకు సంగారెడ్డి డియస్పి గారి ఆధ్వర్యంలో నారాయణరెడ్డి కాలనీలో 100 మంది సంగారెడ్డి సబ్-డివిజన్ పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ ప్రోగ్రామ్ ( కార్డన్ అండ్ సర్చ్ ) నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. సంగారెడ్డి టౌన్, నారాయణరెడ్డి కాలనీని 100 మంది పోలీసులతో చుట్టూ ముట్టి లోపలి వ్యక్తులు బయటకు వెళ్ళకుండా, బయటి వ్యక్తులు లోపలికి రాకుండా ఒక కాంచె లాగా ఏర్పాటు చేసి, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, సంగారెడ్డి పట్టణంలో గల వివిధ పరిశ్రమలలో పని చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి ఉపాదికి వచ్చే మైగ్రేట్ లేబర్ అధిక సంఖ్యలో నివాసం ఉంటారని, సరైన గుర్తింపు కార్డ్ లేని వ్యక్తులను మరియు సరైన పత్రాలు లేని వాహనాలను 42- బైక్స్ మరియు 3- ఆటోలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీ చుట్టూ జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద, అపరిచిత వ్యక్తులపై నిఘా ఉంచాలని, అసాంఘీక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ %వా-చీూదీ% నెంబర్ 8712656777 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, జోగిపేట సి.ఐ అనిల్, కొండాపూర్ సి ఐ వెంకటేశం, సబ్-డివిజన్ ఎస్ఐలు, ట్రైనీ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.







# పలు కేసుల్లో గంజాయి పట్టివేత.. పలువురి అరెస్టు..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ధారీల్‌పేట్‌లో కిష్ణసింగ్ అనే వ్యక్తి ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్ జి ఎఫ్ టీమ్ బుధవారం దాడులు నిర్వహించాయి. కిష్ణసింగ్ ఇంట్లో 1.474 కేజీల గంజాయి పట్టుబడిరది. ఈ కేసులో కిష్ణసింగ్, వికాష్ సింగ్‌లను అరెస్టు చేశామని, మరో నలుగరిపై కూడ కేసు నమోదు చేశామని ఎస్ టి ఎఫ్ టీమ్ లీడర్ అంజి రెడ్డి తెలిపారు. ఇంద్రేష్‌సింగ్, నీత్ బాయి, గౌతమ్‌సింగ్, గోవింద్ సింగ్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు.లాల్‌దార్వాజ ప్రాంతంలో ఒక ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు బుధవారం ఎస్ టి ఎఫ్ టీమ్‌లు దాడులు నిర్వహించాయి.ఈ దాడిలో 1.436 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఈ కేసులో పి.నాగరాజు, ఉజ్వల సాయి కుమార్ రాజు, కె. సౌజన్య, షేక్ గులామ్‌లపై కేసునమోదు చేసినట్లు ఎస్ టి ఎఫ్ సీఐ సుబాష్ చందర్ తెలిపారు.






# అంగరంగ వైభంగా అయ్యప్ప పడిపూజ..

**తెలుగు వెలుగు ప్రతినిధి .రాయికల్ డిసెంబర్ 18.**

రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ కన్నుల పండుగ నిర్వహించారు... కేరళ నుంచి వచ్చిన పీఎం మనోజ్ ఎంబ్రాంత్రి ఆధ్వర్యంలో మహా పడిపూజ ను వైభవంగా నిర్వహించారు... అనంతరం స్వాములకు భక్తులకు అల్పాహారం అందజేశారు..ఈ కార్యక్రమంలో సాయపటస్టు చైర్పర్సన్ నివేదిత కృష్ణారావు, వైస్ చైర్మన్ హిమవంతరావు, అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, సంతోష్, గురు స్వాములు తదితరులు ఉన్నారు





# రూ. లక్ష విలువ 35 మద్యం బాటిళ్ల స్వాధీనం.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

అమ్మకాలు బార్‌లో.. మద్యం మాత్రం షాప్‌లో అడ్డదారిలో లాభాలను అర్జించడానికి బార్ యజమానులు ఎవ్వరికి అనుమానం రాకుండ మద్యం షాపుల్లోని మద్యం అమ్మకాలు చేపడుతున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎం/ఎస్ హార్ట్ కప్ కపే రెస్టారెంట్ అండ్ బార్‌లో మంగళవారం రాత్రి రంగారెడ్డి ఎస్ టి ఎఫ్ బి టీమ్ సీఐ సుబాష్ చంద%-%ర్ , ఎస్సై అఖిల్ టీమ్ సభ్యులు బార్‌లోని మద్యాన్ని తనిఖీ చేశారు.బార్‌లో ఉన్న ఓడ్కా, వీస్కీ బాటిళ్లపై బార్ కోడ్ చేశారు. ఈ బార్ పేరున ఉండాల్సిన మద్యం బాటిళ్లు ఇతర ప్రాంతానికి చెందిన మద్యం దుకాణానికి చెందినవిగా వచ్చాయి.బార్‌లో అమ్మాల్సిన మద్యం మరో మద్యం దుకాణానికి చెందిన మద్యంగా గుర్తించారు.బార్ లో అమ్మకాలు జరపడానికి మద్యం కొనుక్కోవాల్సి చేయాల్సిన యజమాని మద్యం దుకాణంలోని మధ్యాన్ని తీసుకువచ్చి అమ్మకాలు జరపడం నేరం కావడంతో భారు వ్యాపారి పై కేసు నమోదు చేశారు. బార్‌పై కేసు నమోదు చేసి మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.తప్పుడు మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు..ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరికట్టడానికి ఎక్సైజ్ కంటిపై కునుకు లేకుండా శ్రమిస్తున్నారని అసిసేంట్ కమిషనర్ ఆర్ కిషన్ అన్నారు. స్థానికం గా మద్యం డిపోలో కొనుక్కోలు చేయాల్సిన మద్యాన్ని మద్యం షాపుల నుంచి తీసుకువచ్చి అమ్మకాలు జరపడం నేరమని అన్నారు. బార్ యజమానులు పన్నుల నుంచి తప్పించుకోవడానికి మద్యంషాపుల్లోని మద్యాన్ని బార్లలో వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఈ విషయంలో బార్లు, పబ్బుల యజామానులు తస్మత్ జాగ్రత్తగా ఉండాలని అసిస్టేంట్ కమిషనర్ ఆర్ కిషన్ హెచ్చరించారు. ఒక చోట అమ్మకాలు చేపాట్టాల్సిన మద్యాన్ని మరో అమ్మకాలు చేపట్టిన బార్ యజమానిపై కేసు నమోదు చేశామన్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 1.05 లక్షలుగా ఉంటుంద%-%న్నారు.మద్యాన్ని పట్టుకున్న ఎస్టీఎప్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.




# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం అందించిన దాతలు.

**కొడిమ్యాల:డిసెంబర్18(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న"శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి" దేవాలయమునకు కొడిమ్యల వాస్తవ్యులు గడ్డం తిరుపతిరెడ్డి-విజయలక్ష్మీ,కూతురు అల్లుడు నీలిమరాణి -మహిపాల్ రెడ్డి,కుమారుడు నిశాంత్ రెడ్డి,మనుమడు విభాన్స్ రెడ్డి కుటుంబం మనుమడు "విభాన్స్ రెడ్డి పుట్టినరోజు" సందర్భంగా ఆలయానికి "రాజ పోషకులుగా" 50,116/-(యాభై వేల నూట పదహారు)ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.





# హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఇంట ఘనంగా అయ్యప్ప పడిపూజ

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 18**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో బుధవారం రాత్రి మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు గందె రాధిక- శ్రీనివాస్ గృహం వద్ద శ్రీ అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఇంటి వద్ద అందంగా అలంకరించిన అయ్యప్ప పదునెట్టాంబడి పై ఉత్సవ విగ్రహాలను ఉంచి అయ్యప్ప పడిపూజను సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోత్తంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పాటలతో నృత్యాలతో పేట తుళ్ళి చేస్తూ పరవశించి పోయారు. ప్రత్యేక భజన బృందాలు భక్తితో ఆలపించిన భక్తి గీతాలు అయ్యప్ప స్వాములను,భక్తులను పరవశింపజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం పడి వెలిగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు..అయ్యప్ప స్వాముల తో పాటు అయ్యప్ప భక్తులు బంధుమిత్రులకు అల్పాహారం అందజేశారు.కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు గురు స్వాములు, పలువురు ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అదాని అవినీతి వ్యవహారంపై చలో రాజభవన్ కు తరలిన

## కూకట్పల్లి కాంగ్రెస్ శ్రేణులు....

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏఐసీసీ చలో రాజభవన్ పిలుపు కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెల్లి పాల్గొన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ%శీ% నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నెక్లెస్ రోడ్ లోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు బస్సుల్లో కారుల్లో ద్విచక్రాలపై తరలి వెళ్లారు. ముందుగా మూసాపేటలోని ఇందిరా గాంధీ విగ్రహానికి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జెండా ఊపి బస్సు ర్యాలీని ప్రారంభించారు. నెక్లెస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి జిందాబాద్ రాహుల్ గాంధీ జిందాబాద్, కాంగ్రెస్ జిందాబాద్, అంటూ నినాదాలు చేశారు. మోడీ పాలన తీరును ఎండగడుతూ దేశ ప్రతిష్టను దిగజార్చిన ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడినుండి రాజ్ భవన్ వరకు సీఎం రేవంత్ వెంట బండి రమేష్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాదయాత్రగా వెళ్లారు.



# మాజీ కౌన్సిలర్ దేవేందర్ రావు వర్ధంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ దివంగత నేత కురుమయ్య గారి దేవేందర్ రావు వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మరియు, కుటుంబ సభ్యుల తో కలిసి వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



# ఘనంగా ఏపీ టీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏపీటీపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరిసతీష్ రెడ్డి మాట్లాడుతూ షర్మిలమ్మ వైయస్సార్ అడుగుజాడల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా గవర్నమెంట్ ఏర్పడేలాగా ఫైట్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా ఎన్ డి ఏ కూటమి మీద వారు ఇచ్చిన హామీలు మీద ఒకటి నెరవేర్చలేరని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి చెప్పేదే చేస్తాం చేసేదే చెప్తాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని షర్మిలమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఏపీటీపీసీసీ రాష్ట్ర అధికార ప్రదినిది కాసర గడ్డ నాగార్జున హాజరయ్యారు. కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణింద్ర కుమార్, రేష్మ, రామకృష్ణారెడ్డి, బాబురావు (కె. బి.ఆర్), నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో సూపర్ మ్యాక్స్ విశ్రాంత కార్మికుడు మృతి..

**కుటుంబసభ్యుల,కార్మికుల కన్నీటి వీడ్కోల మధ్య చంద్రమౌళి అంత్యక్రియలు..**

**శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి,టీ.ఎన్.టీ.యూ.సీ అధినేత ఇనుగాల పెద్దిరెడ్డి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో కార్మికుడిగా,టి.ఎన్.టీ.యూ.సి యూనియన్ నాయకుడిగా మూడు దశాబ్దాల పాటు క్రియాశీలక పాత్ర పోషించిన చింతల్ ప్రాంతానికి చెందిన ఎం.చంద్రమౌళి మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి,టి.ఎన్.టీ.యూ.సి అధినేత ఇనుగాల పెద్దిరెడ్డి విచారం వ్యక్తం చేశారు.సూపర్ మాక్స్ పరిశ్రమలో సుదీర్ఘకాలంగా పనిచేసి 24 డిసెంబర్ 2022 పదవి విరమణ పొందారు.పరిశ్రమ నుండి తనకు రావలసిన సెటిల్మెంట్ బకాయిలు చూడకుండానే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో తోటి కార్మికులు,బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.ముందుగా చంద్రమౌళి భౌతికకాయంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా టి.ఎన్.టి. యూ.సి యూనియన్ లో వ్యవస్థాపక నాయకులుగా పనిచేస్తూ మూడు అగ్రిమెంట్లలో యూనియన్ నాయకులుగా పనిచేసిన ఆయనతో నాకున్న అనుబంధం మర్చిపోలేనిదని గుర్తు చేసుకున్నారు.చంద్రమౌళి అందరితోనూ కలుపుగోలుగా ఉండేవారని ఆయన మృతి జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం చింతల్ లోని ఆయన నివాసం నుండి కుటుంబసభ్యులు,తోటి కార్మికులు,బంధుమిత్రుల అశ్రు నయనాలతో దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులతోపాటు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

### బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి వాస్తవ్యులు ఆంజనేయులు, కృష్ ల నూతన గృహప్రవేశం సందర్భంగా వారినుతన గృహం నందు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర పార్వతి దేవి కళ్యాణ మహోత్సవ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి పాల్గొని మహాశివలింగాభిషేకం పూజ చేసి వారిని అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సందీప్, యు.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, సతీష్, నర్సింగ్, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## స్వామినాథన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

### ఏలూరి శ్రీనివాసరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

టీఎన్జీవో హైదరాబాద్ డిస్టిక్ 11వ యానివర్సరీ స్పోర్ట్స్ మీట్ 2025 బి స్వామినాథన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం టీజీవోస్ హైదరాబాద్ జిల్లా జట్టు వర్సెస్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జట్టు మధ్య క్రికెట్ మ్యాచ్ ను టీజీవోస్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీద మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ. బి శ్యామ్ అసోసియేట్ ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.వి కృష్ణ యాదవ్ పరమేశ్వర్ రెడ్డి రామారావు పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావులు పేర్కొన్నారు. బుధవారం నాడు క్యాంపు కార్యాలయములో యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు, ఎమ్.ఎల్. సి నవీన్ కుమార్ చేతులు మీదుగా బాలానగర్ డివిజన్ కు చెందిన బేబీ జె. భార్గవికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 1,50,000 సంబంధించిన చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వరగాలకు చెందిన పేద ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు.



## ఆటో కార్మికులకు ఎల్లప్పుడూ అండగా బి ఆర్ ఎస్ పార్టీ ...

### కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆటో కార్మికులకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుం దని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఆటో కార్మికులు పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న వ్యతిరేక నిర్ణయాల వల్ల కార్మికుల ఉపాధికి గండిపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులకి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్పల్లిలోని ఆటో కార్మికులును కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని సమస్యలపై కచ్చితంగా పోరాడుతామని వారికి హామీ ఇచ్చారు.



## వివేకానంద నగర్ డివైడర్ పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందించండి...

### పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కమాన్ నుండి రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న రోడ్డు డివైడర్ పనులను ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ తో కలిసి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేసేందుకు వీలుగా రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డివైడర్ ను నిర్మించాలని చెప్పారు. వివేకానంద నగర్ కాలనీ లో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ,ట్రాఫిక్ ను నియంత్రించడానికి రోడ్డు డివైడర్ ఎంతగానో తోడ్పడుతుందని, కాలనీ వాసులకు ఉపశమనం కలుగుతుందని, విద్యార్థులకు,ఉద్యోగులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారి ని దృష్టి లో పెట్టుకొని డివైడర్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ గురువా రెడ్డి, నాయకులు సైదేశ్వర్, శర్మ ,మల్లయ్య, నరేందర్ , శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న

### వి. జగదీశ్వర్ గౌడ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నెక్లెస్ రోడ్డులో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుండి రాజ్ భవన్ వరకు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క,కొండ సురేఖ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,రాష్ట్ర, నియోజకవర్గ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు మద్దతు తెలియజేస్తూ కాకి డ్రెస్సుల్లో అసెంబ్లీకి వెళ్లిన బి.ఆర్.ఎస్ శ్రేణులు...

### కేటీఆర్ ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఆటోలో ప్రయాణించి అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అనేక సమస్యలతో అవస్థలు పడుతున్న ఆటో డ్రైవర్లకు అండగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ఎట్టకేలకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లేందుకు అలాగే ఆటో డ్రైవర్ల సమస్యలను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించే దిశగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఖాకి డ్రెస్సులో అసెంబ్లీకి వెళ్లారు. అంతకుముందు అసెంబ్లీ సభ ప్రాంగణంలో బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసిన కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావులు ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు.





## ఆదానీ, ప్రధాని బంధం దేశం మొత్తానికి తెలుసు...

### దేశ సంపదను అదానీకి దోచిపెడుతున్నారు...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి**




దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలు, అవినీతి ఆరోపణలు మరియు మణిపూర్ లో అల్లర్లపై మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో భాగంగా నెక్లెస్ రోడ్లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి రాజ్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అవినీతి ద్వారా దేశ ఆతులన్నీ ఆదానీ కొల్లగొట్టారని, ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయని, కానీ, భారత్ లో అరెస్ట్ కాదని ఆయనపై విచారణ జరగదని ఎందుకంటే ఆయన్ని మోడీ కాపాడుతున్నాడని అన్నారు. ఆదానీపై అమెరికా లో కేసులు నమోదైతే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఆయన మౌనం వీడకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. 75 ఏళ్ళ పాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్టను పెంచిందని అన్నారు. కానీ ఆదానీ ప్రధాని ఇద్దరూ కలిసి దేశం పరువు తీశారని మండిపడ్డారు. వ్యాపారం చేసేందుకు ఆదానీ లంచాలు ఇచ్చారని అమెరికా సంస్థలు తేల్చాయని చెప్పారు. అసలు ఆదానీని కాపాడడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారో ముందు ఆ విషయం తేలాలని అన్నారు. అదానీ గ్రూప్ కంపెనీల కార్యకలాపాలు, విదేశాల్లో పెట్టుబడులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జెపీసీ) తో విచారణ జరిపించాలని, పారిశ్రామిక రంగంలో ఇలాంటి అనైతిక బంధాలకు, విధానాలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకమన్నారు. పీఎం మోదీ, అదానీ బంధం దేశం మొత్తానికి తెలుసని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కురుమయ్య గారి దేవేందర్రావు వర్ధంతి వేడుకలు...

### వర్ధంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి ప్రాంతానికి చెందిన దివంగత నేత కుర్మయ్యగారి దేవేందర్ రావు 10'వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కూకట్పల్లి కే డి ఆర్ సర్కిల్ లోని దేవేందర్రావు విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని కుర్మయ్య గారి దేవేందర్రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కే. సుదర్శన్ రావు,టీ.కృష్ణ రావు, సంజీవరావు, రాజశేఖర్ రావు, ఆనంద్ రావు, పి.దుర్గాప్రసాదరావు,సురేష్ రావు, దేవేందర్ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి...

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజలు తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ మరియు రాంకి పెరల్ మధ్యలో ఉన్న నాలా వద్ద చెత్త పేరుకుపోయి దోమల సమస్య ఎక్కువగా ఉందని చుట్టుప్రక్కల ఉన్న కాలనీ ప్రజలు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సమస్యను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి నాలా వద్ద ఉన్న చెత్తను వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీచేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. చెత్తను వీధుల్లోనూ కాలువలోను చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రింగ్ కార్మికుడి సిఐటియూ అండ:

**గాయాలపాలైన కార్మికుడి కుటుంబానికి సిఐటియూ ఆధ్వర్యంలో 5 లక్షల నష్టపరిహారం అందజేత..**

**సిఐటియూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్..**

తెలుగు వెలుగు ప్రతినిధి

విధి నిర్వహణలో నాలుగో అంతస్తు పై నుండి కిందపడి తీవ్ర గాయాల పాలైన సెంట్రింగ్ కార్మికుడి కుటుంబానికి సిఐటియూ అండగా ఉంటుందని సిఐటియూ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ భరోసా ఇచ్చారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన గైక్వాడ్ బాలాజీ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు.విధి నిర్వహణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాసనగర్ కాలనీలో నాలుగవ అంతస్తులో సెంట్రింగ్ చెక్క కొడుతూ ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు,వెన్నుపూస విరిగిపోయి తీవ్ర గాయాలు పాలయ్యాడు.ఇంటి యజమాని వెంకటరెడ్డి నిజాంపేట్ లో ఒక ప్రైవేటు హాస్పటల్లో చేర్చి వైద్యం ఖర్చులు చెల్లించి హాస్పటల్ నుండి వెళ్లిపోయాడు.వైద్య ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో హాస్పిటల్ యాజమాన్యం రోగిని వెంటనే తీసుకెళ్లాలని ఒత్తిడి తేగా దిక్కుతోచని సెంట్రింగ్ కార్మికుడి కుటుంబసభ్యులు సిఐటియూ కుత్బుల్లాపూర్ మండల నాయకులని కలసి తమకు జరిగిన అన్యాయాన్ని వారికి క్షుణ్ణంగా వివరించారు.ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియూ నాయకులు హాస్పటల్ కు చేరుకొని ఇంటి యజమానితో చర్చించి ఐదు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు,హాస్పిటల్లో వైద్య ఖర్చులకి మూడు లక్షల రూపాయలు ఇప్పించారు.తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటామని సిఐటియూ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న



భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకపోవడం వల్ల ఇంటి యజమానుల,బిల్డర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ వలసి వస్తుందని దాదాపు మన రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో మేస్త్రీలు,పారకాళు ,,సెంట్రింగ్,ఎలక్ట్రిషన్లు,ప్లంబర్లు,కార్పెంటర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమైన కార్మికుల కుటుంబసభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల నాయకులు పసుల అంజయ్య,జిల్లా నాయకులు ఐలాపురం రాజశేఖర్,శంకర్,చంద్రశేఖర్,మధు తదితరులు పాల్గొన్నారు..

# ప్రధాన అర్చకులు రామాచార్యులు ఆకస్మిక మరణం బాధాకరం:

**ఐ.ఎన్.టి.యు.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..**

తెలుగు వెలుగు ప్రతినిధి



జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి (శ్రీవారి)ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషిని రామాచార్యులు ఆకస్మిక మృతి చాలా బాధాకరమని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ విచారం వ్యక్తం చేశారు.బుధవారం ఉదయం ప్రధానార్చకులు రామాచార్యులు మృతి చెందిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్థివదేహం పై పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.శ్రీ రామాచార్యులు (పంతులు)సుదీర్ఘంగా పూజారిగా పని చేశారని భక్తులతో మమేకమై పూజలు నిర్వహించే వారని గుర్తు చేసుకున్నారు.వారి ఆశీర్వాచనాల కోసం ప్రజలు ఎదురు చూసేవారని,దేవాలయ అభివృద్ధిలో కూడా మంచి సలహాలు ఇచ్చేవారని అన్నారు.పంతులు అకాల మరణం తీరని లోటన్నారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ సంతాప కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.జనార్ధన్,నరేందర్ రెడ్డి,రవీందర్ లు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు..

# శాంతిభద్రతల సమస్య సృష్టించేలా బిఆర్ఎస్: బల్మూరి

హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :

కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే శాంతిభద్రతల సమస్య సృష్టించాలని బీఆర్ఎస్ నాయకులను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుందన్నారు. అందుకే అరెస్ట్ చేస్తారని.. .జైలు కెళ్తానని కలవరిస్తున్నాడని తెలిపారు. అక్రమాలకు పాల్పడితే కేటీఆర్‌పై చట్టపరంగా ప్రజాప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఏ తప్పు చేయకపోతే పదేపదే జైలుకు వెళ్తానని ఎందుకు అంటున్నారు? తప్పు చేసిన్నట్లు తేలితే కటకటాల పాలవుతారు. ముందు మాజీ సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలి. అసెంబ్లీ చర్చలో పాల్గొనాలని బల్మూరి అన్నారు.



# డమ్మీ తుపాకీతో బెదిరించి నగల చోరీ

**వెంటనే పట్టుకున్న పోలీసులు**

కాకినాడ,డిసెంబర్18తెలుగు వెలుగు :

జిల్లా కేంద్రమైన కాకినాడలో పట్టపగలు ఓ దొంగ హల్‌చల్ చేశాడు. నగరంలోని ఓ బంగారం షోరూమ్‌లోకి చొరబడిన దొంగ తుపాకీతో ఉద్యోగిని బెదిరించి ఆభరణాలు దోచుకెళ్లాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దొంగ వద్ద నుంచి తుపాకీతోపాటు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న తుపాకీ డమ్మీదని పోలీసులు తేల్చారు. దొంగను కాకినాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.



# వాకిటి రామ్ రెడ్డి కవితకు ప్రథమ పురస్కారం..

తెలుగు వెలుగు ప్రతినిధి



కుత్బుల్లాపూర్ పరిధి రంగారెడ్డి నగర్ కు చెందిన అభినవ కవి,మానస టూల్ టెక్ అదినేత,ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డి వ్రాసిన “మరపురాని బంధం” కవిత ప్రథమ స్థానంలో నిలించింది.అరుణాక్షర కవిత తోరణాలు సంస్థ అంతర్జాలంలో నిర్వహించిన కవిత పోటిలో పాల్గొన్నారు :రుధిరం పంచుకొని మాతృగర్భము,రూపమైన జన్యుబంధల అనుబంధం,కవితతో ప్రథమ విజేతగా నిలిచారు.ఈ సందర్భముగా సంస్థ అద్యక్షురాలు అరుణ కోదాటి కి ఆత్మీయ అతిధి కృష్ణక్క కి, సమీక్షకులు నాయకంటి నరసింహ్మా రావు కు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.ఈ సందర్భముగా స్పెషల్ గ్రేడ్ కలెక్టర్,ప్రముఖ కవి ఏనుగు నరసింహ్మా రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ సాహిత్య,సామాజిక సేవలోవాకిటి రామ్ రెడ్డి మరింత గొప్పగా రాణించారని మరన్ని అవార్డులు అందుకోవాలని కొనియాడారు.ఈ సందర్భముగా సాహితీ వేత్తలు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు వాకిటి రామ్ రెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు..

# ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

**గురివింద చందంగా కాంగ్రెస్ వ్యవహారం**

**సిఎం ధర్నా చేయడం దారుణం: కిషన్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గ సహచరులతో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్ రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తోందని.. అదానీ అంశంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రూ.100 కోట్లు అదానీ కంపెనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ రూపంలో తీసుకుని ఒప్పందాలు తీసుకున్నారని.. ఎందుకోసం రూ. 100 కోట్ల సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందకోట్ల రూపాయలను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు గుర్తులేదా అంటూ ప్రశ్నించారు. వందకోట్ల సహాయం ఎందుకు అడిగారు? ఎందుకు ఇస్తామన్నారు?.. ఇవన్నీ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని సవాల్ చేస్తున్నా.. రేవంత్ అయినా రాహుల్ గాంధీ అయినా.. ఏ ప్రాతిపదికన అదానీ మీద చర్యలు తీసుకోవాలో చెప్పాలని ప్రశ్నించారు. ఒక సాక్ష్యం చూపిస్తారా అంటూ సవాల్ విసిరారు. మన మీడియా ముందు, న్యాయస్థానాల ముందు, ప్రజలముందు ఆధారాలు చూపించకుండా.. విమర్శలు చేయడం సరికాదన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇటీవల వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో వరుసగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న పార్టీ.. ఇవాళ ఫ్రస్టేషన్‌లో అదానీ మాట మాట్లాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పొరపాటు చేసిందని, కేంద్రం అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ ఇవాళ నిరూపించగలదా అంటూ ప్రశ్నలు గుప్పించారు. మాటమీద నిలబడే సత్తాలేక.. ఇవాళ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిగా సరైన పాలన లేదని.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి మీద విచారణ లేదని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

# హోంగార్డులకు హైకోర్టు బాసట

అమరావతి,డిసెంబర్18తెలుగు వెలుగు :

హోంగార్డులకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. కానిస్టేబుళ్ల భర్తీలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని హైకోర్టు తెలిపింది. ఈమేరకు స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆరు వారాల్లో ప్రత్యేక మెరిట్ జాబితా తయారీ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.




# మార్చి నాటికి ట్రిపుల్ ఆర్ భూసేకరణ

**అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :



వచ్చే మార్చి నాటికి రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని, నాలుగేండ్లలో ఆర్ఆర్ఆర్ పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రోడ్లను విధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ’బీఆర్ఎస్ కు రోడ్లపై అవగాహన లేదు. ఉప్పల్ ఫ్లై ఓవర్ ను ఆరేండ్లు ఖాళీగా పెట్టారు. గత పాలకులకు ఎంతసేపు పైసలు వచ్చే కాళేశ్వరం తప్ప రోడ్లను పట్టించుకోలేదు. కమీషన్ తీసుకుని కూలిపోయే కాళేశ్వరం కట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కోసం నాలుగు లైన్ల రోడ్లను ఆరు వందల కోట్లతో వేసుకున్నారు. లక్ష కోట్ల విలువ చేసే ఓఆర్ఆర్ అమ్ముకున్నారని ఆరోపించారు. హరీశ్‌రావుకు దబాయించడం తప్ప పని చేయడం తెల్వదు. నేను మాట్లాడుతుండగా ఎంత రిక్వెస్ట్ చేసినా కూర్చోవడం లేదు. ఆయనకు కూలిపోయే కాళేశ్వరం కట్టి కమిషన్ తీసుకోవడం మాత్రమే తెలుసు. రోడ్లు వేయడం చాతకాదు.. కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని మంత్రి మండిపడ్డారు.

# విద్యారంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**అసెంబ్లీలో చర్చలో కూనంనేని తదితరుల డిమాండ్**

హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :



ఏ ప్రభుత్వానికైనా విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉంటుందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. విద్యాలయాలను బాగు చేయాలని భారాస అధినేత కేసీఆర్‌కు మొదట్లో ఉండేదని.. ఆ తరువాత ఆయన అంచనాలు మారిపోయాయన్నారు. విద్యాలయాలు, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాల చర్చలో పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడారు. ‘విద్యా రంగాన్ని ప్రక్షాళన చేయాలనే కసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో కనిపిస్తోంది. స్కిల్స్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు నిర్ణయాలతో ఆ విషయం స్పష్టం అవుతోంది. అయితే, ముఖ్యమంత్రి ఒక్కరికే ఆ తపన ఉంటే సరిపోదు. పైనుంచి కింది స్థాయి వరకు ఆచరించాలి. ప్రభుత్వ విధానాల వల్ల ఉపాధ్యాయులు సంతోషంగా లేరు. పాఠశాల విద్యకు సంబంధించి 20వేల వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సర్వ శిక్షా అభియాన్ వాళ్లకు కనీస వేతనం అమలు చేయడం లేదు‘ అని కూనంనేని పేర్కొన్నారు. ‘ప్రజలు తమ ఏడాది సంపాదనలో విద్య, వైద్యానికే 90శాతం ఖర్చు చేస్తున్నారు. పేదవాళ్లు మరింత పేదవాళ్లవుతున్నారు. ఆశ్రమ, గురుకుల పాఠశాలలను గత ప్రభుత్వం పదేళ్లపాటు నిర్లక్ష్యం చేసింది. నాణ్యమైన విద్యను అందించకపోగా బర్రెలు, గొర్రెలు కాసేలా ప్రేరేపించారు. పేదవాడు విద్యకు దూరం కావాలని కేసీఆర్ ప్రభుత్వం కుట్ర చేసిందని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు.‘ఏడాది కాలంలో వెయ్యి మంది గురుకుల పాఠశాలల విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. 40 మంది విద్యార్థులు చనిపోయారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ పెరిగిపోతున్నాయనిభాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ అన్నారు.

# సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన స్పీడ్ బోటు

**పలువురు పర్యాటకుల గల్లంతు**

**ప్రమాద సమయంలో పడవలో 66 మంది ప్రయాణికులు**

**21మందిని రక్షించిన కోస్ట్‌గార్డ్ సిబ్బంది**

ముంబై,డిసెంబర్ 18తెలుగు వెలుగు :

దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని సముద్రంలో ప్రయాణికులతో నిండిన పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో బోటులో ఉన్న ప్రయాణికులంతా నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు మరో బోటులో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో బోటులో 60 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం వారిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కొంత మందిని రక్షించారు. ఒకరు మృతి చెందినట్లు సమాచారం. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ పడవ గేట్‌వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా వైపు వెళుతోంది. బుధవారం(డిసెంబర్ 18) మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ సమయంలో అస్పష్టమైన వాతావరణం కారణంగా, పెద్ద సంఖ్యలో పర్యాటకులు గేట్‌వే ఆఫ్ ఇండియాకు చేరుకున్నారు. వీరిలో చాలా మంది బోటింగ్‌కు కూడా సముద్రంలోకి వెళ్లారు. కొందరు పర్యాటకులు స్పీడ్ బోటులో ఎలిఫెంటా వైపు వెళ్తున్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. వారి పడవ ఒడ్డు నుంచి 50 మీటర్ల లోపలికి వెళ్లగానే ఒక్కసారిగా ఏదో జరిగి మునిగిపోవడం ప్రారంభించింది. యాదృచ్ఛికంగా, ఒక పెద్ద పడవ అక్కడికి చేరుకుంది. మునిగిపోతున్న పడవ నుండి కొంతమంది ప్రయాణికులను పెద్ద పడవలోకి తీసుకువెళ్లారు. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సమాచారం అందుకున్న వెంటనే, అనేక ఇతర బోట్లతో సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాదంలో ఒకరి మృతి చెందగా, 21 మందిని కోస్ట్‌గార్డ్ రక్షించింది. మిగిలి ప్రయాణీకులను రక్షించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రమాద సమయంలో పడవలో 66 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బోటులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారులు గల్లంతైన వారి ఆచూకీ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం డైవర్ల బృందాన్ని సముద్రంలోకి దింపారు.



# భవానీపై ఒక్క గీత పడిన ఊరుకోను

## ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

**అమరావతి, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**



భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో జరుగుతోన్న ఏర్పాట్లలో భాగంగా ఇంజనీరింగ్ విభాగం అధికారుల పనితీరుపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీ షా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్క భవానీకి గీత బడిన ఊరుకోనంటూ ఇంజనీరింగ్ విభాగం అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులకు కీలక సూచనలు చేశారు. భవానీ దీక్ష విరమణ నేపథ్యంలో ఏర్పాట్లును ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవానీలు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాలినడకన వచ్చే భవానీలకు హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేశామని వివరించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేశామన్నారు. వారి కోసం ప్రత్యేకంగా వాష్ రూమ్స్‌తోపాటు టాయిలెట్స్ సైతం సిద్ధం చేశామన్నారు. భవానీ భక్తుల కోసం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ఎంత మంది భవానీలు వస్తున్నారో ముందుగానే తెలుసుకో వచ్చునని నగర పోలీస్ కమిషనర్ సీపీ రాజశేఖర బాబు వెల్లడించారు. డ్రోన్స్ ద్వారా పూర్తిగా మానిటరింగ్ చేస్తున్నామన్నారు. భవానీల దీక్ష విరమణ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 3 వేల మంది పోలీసులను బందోబస్తునకు వస్తున్నారని వివరించారు. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే భవానీ దీక్ష విరమణ కార్యక్రమాలు.. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని చెప్పారు. ఇప్పటికే శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారని తెలిపారు. అలాగే పోలీసులు, వీఎంసీ, ఆలయ అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ అందరం భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. అయితే వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే విధంగా అన్న వితరణకు సంబంధించిన ఏర్పాట్లను సైతం దగ్గరుండి పరిశీలిస్తున్నామని చెప్పారు.

# జల జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికీ మంచినీరు

## 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ : డిప్యూటీ సీఎం పవన్‌కుమార్

**అమరావతి, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**



జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి పంపు, వాటి ద్వారా నాణ్యమైన మంచినీరు అందించాలనేది లక్ష్యమన్నారు. 2019 ఆగస్టులో ప్రారంభమైనప్పటికీ నీటిని అందించడానికే పరిమితం అయ్యిందని.. 2024 నాటికి మరింత బలోపేతం చేసి రోజూ నీటి సరఫరా చేయాలన్నారు. 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నామన్నారు. నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నామని.. అమృతధార ద్వారా లోపాలు, ఇబ్బందులు సరిచేసి మంచినీటిని అందిస్తామన్నారు. నేడు నీరు ఎంత ఎక్కువ తాగితే అంత మంచిది అంటున్నారని.. నీరు దొరకని సమయాల్లో మనకు ఆ విలువ ఏమిటో తెలుస్తుందన్నారు. పొలిటికల్‌గా ఆకాశం అంత పందిరి వేస్తాం అన్నట్లుగా హామీలు ఇస్తామని.. కానీ ఆచరణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉందన్నారు. భీష్మ ఏకాదశిన 24 గంటలు మంచి నీళ్లు తాగకుండా ఉంటే ఆ ఇబ్బంది తెలుస్తుందన్నారు. "నేను ఈ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే... అనేక లోపాలు తెలిశాయి. ఈ పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారు. కేరళ 46 వేల కోట్లు అడిగితే.. మన ఏపీ మాత్రం 26 కోట్లే అడిగింది. మన రాష్ట్ర వాటా కూడా గత ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల జల జీవన్ మిషన్ అమలు కాలేదు. నేను కేంద్ర పెద్దలతో మాట్లాడితే వారు కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చెప్పారు. నాలుగు వేల కోట్లను సద్వినియోగం చేయలేక పోయింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పని చేశారు. నీరు ఎలా తెస్తారో చూడకుండా పైపులు మాత్రం వేశారు. రిజర్వాయర్‌ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా.. వాటిపై దృష్టి పెట్టలేదు" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయకత్వంలో ఈ నీటి సరఫరాపై దృష్టి పెట్టామన్నారు. సీఆర్ పాటిల్ దగ్గర కూడా మన రాష్ట్రానికి రూ.76 కోట్లు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక సిద్ధం చేసి జలశక్తి మంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. "పని చేయాలనే తపన ఉన్న అధికారులు మన రాష్ట్రంలో ఉన్నారు. నేను ఎక్కడకి వెళ్లినా పైపులు వేశారు.. నీళ్లు రావడం లేదని ఫిర్యాదులు చేశారు. గత ప్రభుత్వం 70.40 లక్షల గృహాలకు ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై పల్స్ సర్వే చేస్తే 55.30 లక్షల మందికి మాత్రమే నీటి కుళాయిలు పెట్టినట్లు తేలిందన్నారు. ప్రతి జిల్లాలో నీటి సరఫరాకు ఉన్న ఇబ్బందులు, వనరులు తెలుసుకునేందుకు ఈ వర్కు షాపు ఏర్పాటు చేశాం. మోడీ కలలను సాకారం చేసేలా ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలి. ప్రతి వ్యక్తికి 55 లీటర్లు ఇచ్చేలా జల జీవన్ మిషన్ ద్వారా పనులు చేయండి. మానవతా దృక్పథంతో అందరూ కలిసి పనిచేయాలి. పైపు లైన్లు డిజైన్‌లు కూడా గందరగోళంగా ఉన్నాయి. గొయ్యి తవ్వి పైప్ లైన్ వేయడం తప్ప.. నీటి సరఫరాపై గత పాలకులు దృష్టి పెట్టలేదు. వీటికి శాశ్వతమైన పరిష్కారం చూడాలి... తాగునీటిని అందించాలి" అని అన్నారు.

# అరెస్ట్ కోసం కెటిఆర్ తహతహ

## ఎంపి చామల హాట్ కామెంట్స్

**హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**



ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైందని.. మరో రెండు, మూడు రోజుల్లో పోలీసులు ఆయనను అరెస్ట్ చేస్తారని తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేటీఆర్ అరెస్ట్‌పై అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడు అరెస్టు చేస్తారని కేటీఆర్ ఎదురు చూస్తున్నాడు.. ఆయనకు అరెస్టు కావాలనే ఇంట్రెస్ట్ చాలా ఎక్కువగాప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మీద విష ప్రచారం చేస్తూ కేసులు పెట్టించుకోవాలనే భావనలో ఆయన ఉన్నారని.. అరెస్టయి ట్రెండింగ్‌లోకి రావాలని కేటీఆర్ భావిస్తున్నట్టు ఉన్నాడన్నారు. ఎవరైనా సరే చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు.

# పేర్నినాని చుట్టూ బియ్యం అక్రమాలు

## బియ్యం మాయంపై దర్యాప్తు ముమ్మరం

### ఎవ్వరినీ వదలబోమంటున్న మంత్రులు

**అమరావతి,డిసెంబర్18 తెలుగు వెలుగు :**



చవక బియ్యం పథకం ఓ మాఫియాలా తయారయ్యింది. రాజకీయ పార్టీల నేతలకు ఇదో ఆదాయ వనరుగా మారింది. అలాగే దీనిద్వారా వేలకోట్లు దుబారా అవుతున్నా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. రూపాయి బియ్యంతో వేలకోట్లు సంపాదిస్తున్నారు. ఎవరికి వారు దీనిపై ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. ఈ క్రమంలో రేషన్ బియ్యం దారిమళ్లింపు కథా వ్యవహారం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. పేర్నినాని కుటుంబం చుట్టూ ఇది తిరుగుతోంది. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పట్టుబట్టడంతో వ్యవహారం మెల్లగా బయటకు వచ్చింది. చివరకు ఇది హైకోర్టులో విచారణకు వచ్చింది. తాము తప్పు చేయలేదు కాబట్టే బియ్యం మాయంపై లేఖరాశామని పేర్నినాని ప్రకటించి ఊరుకున్నా, ఆయన దీని నుంచి తప్పించుకోలేరని అర్థం అవుతోంది. ఆయన భార్య ఇప్పటికీ అజ్ఞాతం వీడలేదు. అడ్డంగా దొరికిపోయాక బుకాయించడం దేనికని అధికారపార్టీ ప్రశ్నిస్తోంది. పేదల బియ్యాన్ని బుక్కినవారినెవ్వరినీ వదిలే ప్రసక్తే లేదని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్..మరోమంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం మెడకు రేషన్ బియ్యం వివాదం చుట్టుకుంది. మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో నాని సతీమణి పేరుతో ఉన్న గోడాన్‌లో బియ్యం మిస్సింగ్ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడాన్‌లో 187 టన్నుల రేషన్ బియ్యం మాయమయ్యాయి. అయితే, తమ గొడాన్‌లో మాయమైన బియ్యం ధర ఎంతో చెప్తామని కృష్ణాజిల్లా జేసీకి లేఖ రాయడం సంచలనంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో గత నెల 28, 29 30 తేదీల్లో పౌర సరఫరాల శాఖ అధికారులు ఎంఎల్ఎస్ పాయింట్లలో తనిఖీలు చేపట్టగా 187 టన్నుల తేడా ఉన్నట్లుగా గుర్తించారు. కోటి డెబ్బై లక్షల రూపాయలు చెల్లించాలంటూ నోటీసులు పంపారు . దీంతో మాజీ మంత్రి పేర్ని నాని కోటి రూపాయల డీడీలు తీయించి ఈ నెల 14న జేసీ కార్యాలయంలో అందజేశారు. మరో 70 లక్షల రూపాయలను సోమవారం చెల్లించారు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి రూ.1.7 కోట్ల డీడీలను అధికారులకు అందజేశారు. ఈ వ్యవహారంలో గోడౌన్ ఓనర్ గా ఉన్న జయసుధ పై క్రిమినల్ కేసు నమోదు చేశారు పోలీసులు దీంతో పేర్ని సతీమణి జయసుధ, తనయుడు కృష్ణమూర్తి అజ్ఞాతంలోకి వెళ్లారు. మచిలీపట్నం జిల్లా కోర్టులో జయసుధ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీని విచారణను ధర్మాసనం తిరిగి 19కు వాయిదా వేసింది. రెండు రోజులు తర్వాత పేర్నినాని అజ్ఞాతం వీడారు. సోమవారం తన ఇంటికి చేరుకోవడంతో వైసీపీ నేతలు ఆయనను పరామర్శించారు . బియ్యం లెక్కల్లో తేడాలు ఎందుకు వచ్చాయో తనకు తెలియదని పేర్ని నాని అంటున్నారు. తాము తప్పు చేయలేదు కాబట్టే బియ్యం మాయంపై లేఖరాశామని పేర్నినాని చెప్పారు.మరోవైపు పేర్ని జయసుధ పేరుతో రేషన్ నిల్వలు ఉన్న గోడౌన్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని మార్కెటింగ్ గోడౌన్లకు తరలించారు. తర్వాత లెక్కలు చూసి తేడాలుంటే కేసులు పెడతామని అధికారులు అన్నారు. పేర్నినాని కేసులో కక్ష సాధింపులేమీ లేదన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.. 4వేలకు పైగా బ్యాగులు మిస్ అయినట్టు గుర్తించామన్నారు. దర్యాప్తు తర్వాత చట్టప్రకారం పేర్ని నాని కుటుంబంపై చర్యలుంటాయన్నారు. మరోవైపు తమ నేతలను కూటమి ప్రభుత్వం టా÷-గ్గ్ం÷ట్ చేసిందంటోంది వైసీపీ. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వేధింపులకు పాల్పడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తంగా స్టెల్లా అనే నౌకలో ఈ బియ్యం దొరకడం మరో ట్విస్ట్. మొత్తంగా గత ఐదేళ్లుగా బియ్యాన్ని సముద్రాన్ని దాటించారు. తెలంగాణలో సైతం హోటళ్లకు ఈ బియ్యం కల్పతరువుగా మారింది.

# కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహం

## ఆగిపోయిన పెళ్లి... పెళ్లి కూతురు తల్లికి గుండెపోటు

### మళ్లీ చర్చల ద్వారా జరిగిన పెళ్లి

**గుంటూరు, డిసెంబర్ 18 తెలుగు వెలుగు ప్రతినిధి**



కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహంతో ఓ యువ ఐపీఎస్ వివాహం పెళ్లిపీటలపై ఆగిపోయింది. దీంతో పెళ్లికుమార్తె తల్లికి గుండెపోటు వచ్చింది. పెళ్లి కొడుకు ఇంటిముందు పెళ్లికూతురు బంధువులు ఆందోళన చేయగా.. చివరకు ఐపీఎస్ పెళ్లికి అంగీకరించాడు. గుంటూరు నగరానికి చెందిన ఐపీఎస్ అధికారితో తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కుమార్తెతో పెళ్లి నిశ్చయించారు. దీంతో డిసెంబర్ 17న సాయంత్రం గుంటూరులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ పెళ్లి వేడుకకు తెలంగాణ నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు గుంటూరుకు తరలివచ్చారు. ఆ క్రమంలో పెళ్లి కుమారుడు ఇంటి నుంచి కాంగ్రెస్ జెండాలతో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లేందుకు నాయకులు ప్రయత్నించారు. ఆ ప్రయత్నం మంచిది కాదని పార్టీ కేడర్‌ను ఐపీఎస్ బంధువులు వారించారు. అందుకు వధువు తరఫు బంధువులు ససేమిరా అన్నారు. ఈ నేపథ్యంలో వరుడు ఐపీఎస్ అధికారి కావడంతో.. పార్టీ జెండాలు మంచిది కాదంటూ.. పెళ్లి కుమార్తె బంధువులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ వధువు బంధువులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో యువ ఐపీఎస్ అధికారి ఆగ్రహం కట్టలు తెంచుకొంది. ఈ పెళ్లి చేసుకొనేందుకు ఐపీఎస్ అధికారి నిరాకరించాడు. ఈ విషయం తెలిసి.. పెళ్లి కుమార్తె తల్లికి తీవ్ర గుండెపోటు వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కేడర్.. ఐపీఎస్ అధికారి నివాసం వద్ద ఆందోళన చేపట్టింది. ఈ ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఐపీఎస్ అధికారిని వివాహానికి ఒప్పించేందుకు.. చర్చి పెద్దలు, పాస్టర్లు చర్యలు చేపట్టారు. గత అర్ధరాత్రి 12.00 గంటల నుంచి బుధవారం ఉదయం 7.00 గంటల వరకు చర్చలు జరిగాయి. చివరకు ఈ చర్చలు ఫలప్రదమయ్యాయి. బుధవారం.. అంటే ఈ రోజు సాయంత్రం.. అదే వివాహ వేదికగా పెళ్లి ముహూర్తం ఇరు వర్గాల పెద్దలు కలిసి నిశ్చయించారు. ఈ ఐపీఎస్ అధికారి గుజరాత్ కేడర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అదీకాక.. జిల్లాలో సదరు కాంగ్రెస్ నాయకుడికి భారీగా కేడర్ ఉంది. దీంతో తమ నాయకుడు కుమార్తె వేడుకకు వారంతా గుంటూరు తరలి వచ్చారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఖాకీ చొక్కాలు ధరించి తెలంగాణ అసెంబ్లీకి బయల్దేరారు. ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. కాగా, ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల జాబితాను ఇచ్చామని పేర్కొన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని.. బీఆర్ఎస్ పక్షాన వారికోసం పోరాడతామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు, వారికి ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని ఇప్పటికే బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ప్రభుత్వ ముందుచూపు లేని విధానాల వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ తమ వాయిదా తీర్మానంలో పేర్కొంది. కాబట్టి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏటా 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని పేర్కొంది. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.




# అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టండి

## మాజీ సీఎం జగన్ ముడుపుల విషయాన్ని కూడా నిగ్గులేల్చండి

### రాజ్‌భవన్ యాత్రలో వైసీపీ నేత వైఎస్ షర్మిల

**అమరావతి, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**



ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ వ్యవహారంపై వెంటనే జేపీసీ ఏర్పాటు చేసి విచారణ జరపాలని మోదీ ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే గౌతమ్ అదానీ వద్ద వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ముడుపులు తీసుకున్న వ్యవహారంలో ఏసీబీ రంగంలోకి దింపి విచారణ చేపట్టేలా ఆదేశించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో గౌతమ్ అదానీపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ యాత్ర చేపట్టారు. అయితే ఈ యాత్రను నగర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. అదానీ, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మధ్య ముడుపుల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. స్వయంగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కి అదానీ గ్రూప్ రూ.1,750 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ నివేదిక ఇస్తే.. కేంద్రంలో మోడీ కానీ.. రాష్ట్రంలో చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదంటూ వైఎస్ షర్మిల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ సైతం జరిపించడం లేదన్నారు. అదానీ మీద ఈగ కూడా వాలనివ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రపంచం ముంగిట దేశం పరువు, ఖ్యాతిని అదానీ తీస్తే.. ఆయన వద్ద లంచాలు తీసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. స్వలాభం కోసం విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి.. జనం నెత్తిన రూ.1.50 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఇదో పెద్ద కుంభకోణమంటూ గతంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రధాని మోదీకి, అదానీకి భయపడి టీడీపీ మౌనం పాటిస్తోందన్నారు. లంచం ఆరోపణలు వెల్లువెత్తినా.. గౌతమ్ అదానీ వ్యవహారంలో కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అందుకు నిరసనగా ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపట్టాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో జరిగిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇక పక్క రాష్ట్రం తెలంగాణలో సైతం ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు సైతం హాజరయ్యారు.

# వ్యవసాయాభివృద్ధికి తక్షణ చర్యలు

**పంటలకు కనీస మద్దతు ధరల స్థిరీకరణ ముఖ్యం**

**పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ వెల్లడి**

**న్యూఢిల్లీ,డిసెంబర్18తెలుగు వెలుగు :**

వ్యవసాయ చట్టాలు తీసుకుని వచ్చినప్పుడు ప్రధాని మోడీ కనీసం ఏ ఒక్కరితోనూ చర్చించలేదు. దేశవ్యాప్తంగా నిరసనలు రావడంతో దానిని వెనక్కు తీసుకున్నారు. అప్పుడు చట్టంలోని మంచిని గానీ చెడును గానీ పార్లమెంటులో కనీసంగా అయినా చర్చించలేదు. ఈ క్రమంలో పంటలకు అందిస్తున్న కనీస మద్దతు ధరలకు (ఎంఎస్‌పి) చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని వ్యవసాయం, పశుసంవర్ధకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని అన్నదాతలు, పలు రైతు సంఘాలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కోరుతూ శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద రైతులు ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ సిఫారసు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, జలంధర్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చెన్నీ నేతృత్వంలోని కమిటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించిన గ్రాంట్ల డిమాండ్లపై లోక్‌సభకు తన తొలి నివేదికను అందజేసింది. నిజానికి మద్దతు ధరలతో పాటు, వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు రావాల్సి ఉంది. రైతులకు మద్దుతతో పాటు, వ్యవసాయ ప్రోత్సాహకాలు అందాలి. అలాగే దేశంలో ఆహారధాన్యాల దిగుబడిని పెంచుకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే వీటి దిగుబడులు తగ్గించుకోవడం ద్వారా దేశీయంగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.దేశంలో వ్యవసాయ సంస్కరణలు, రైతుల సంక్షేమం కేంద్రంగా జరుగుతున్న చర్చలో ఎంఎస్‌పీల అమలు కేంద్ర బిందువుగా ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పిస్తే దేశంలో రైతుల ఆత్మహత్యలను తగ్గించవచ్చునని పేర్కొంది. రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం, మార్కెట్‌లో నెలకొంటున్న అస్థిర పరిస్థితుల నుండి వారికి రక్షణ కల్పించడం, రుణ భారాన్ని తగ్గించడం ద్వారా ఆత్మహత్యల నుండి రైతులను కాపాడవచ్చు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది. రైతుల ఇక్కట్లకు, ఆత్మహత్యలకు రుణభారమే కారణమని కమిటీ అభిప్రాయపడింది. అన్నదాతలు,



వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేసేందుకు ఓ పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచించింది. 2021-22, 2024-25 మధ్యకాలంలో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు అధిక కేటాయింపులు జరిపినప్పటికీ కేంద్ర ప్రణాళికా వ్యయంలో ఈ శాఖ వాటా 3.53 శాతం నుండి 2.54 శాతానికి తగ్గిపోయిందని కమిటీ అందజేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కమిటీ కోరింది. పిఎం - కిసాన్ పథకానికి అందిస్తున్న వార్షిక మద్దతును రూ.6,000 నుండి రూ.12,000కు పెంచాలని కూడా సిఫారసు చేసింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అందేలా చూడడానికి సాధ్యమైనంత త్వరగా జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, దీనివల్ల వారికి లభించాల్సిన హక్కులు దక్కుతాయని కమిటీ తెలిపింది. ఇకపోతే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వేతనాలు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా లేవని పార్లమెంటరీ ప్యానెల్ తెలిపింది. ఎంజిఎన్ఆర్ఇజిఎపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్ తన నివేదికను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్పించింది. ఈ పథకం కింద 2008 నుంచి చెల్లిస్తున్న వేతనాలపై ప్యానెల్ అధ్యయనం చేసింది. తక్కువ వేతనాలు, ఆలస్యంగా చెల్లింపులు చేయడం కార్మికుల్ని నిరుత్సాహపరుస్తుంది.మెరుగైన వేతనాలు ఇచ్చే ప్రాంతాలకు వలస, పనికోసం వెళ్లడానికి ప్రేరేపిస్తుందని ప్యానెల్ పేర్కొంది. ఉపాధి వేతనాల స్థిరీకరణ కోసం ఇప్పటి వరకూ బేస్ రేట్‌ను సవరించలేదని ప్యానెల్ విమర్శించింది.

# జేపీసీ సభ్యుల పేర్లు ఖరారు చేసిన పార్టీలు

**కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పేరు ప్రతిపాదన**

**పరిశీలనలో మరికొందరి పేర్లు**

**బీజేపీ నుంచి ప్యానెల్ సభ్యుల నియామకం ఖరారు**

**ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లు ప్రతిపాదన**

**తృణమూల్ కాంగ్రెస్ నుండి జేపీసీకి ఇద్దరి ప్రతిపాదన**

**బిల్లుపై అధ్యయనానికి కమిటీలో 31మందితో కమిటీ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

జమిలి ఎన్నికల బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైన వేళ జేపీసీలో తమ తరఫు నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల పేర్లను పార్టీలు ఖరారు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రియాంకతో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లను ప్యానెల్ సభ్యులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ కూడా జేపీసీకి ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లను జేపీసీకి పంపనున్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. శివసేనకు చెంది శ్రీకాంత్ శిందే, జేడీయూ నుంచి సంజయ్ ఝా, డీఎంకే తరఫున టీఎం సెల్వగణపతి, పీ విల్స్?న్? ఉన్నారు. బిల్లుపై అధ్యయనం చేయడానికి కమిటీలో 31మంది ఎంపీలు ఉంటారని, అందులో లోక్?సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10మంది ఉండనున్నట్లు సమాచారం. విపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య లోక్‌సభ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రెండు బిల్లులను కేంద్రం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని జేపీసీకి పంపాలంటే ముందు లోక్‌సభ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత జేపీసీని స్పీకర్ ఏర్పాటు చేస్తారు. మంగళవారం జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఈ బిల్లుపై ఎన్?డీఏ మిత్ర పక్షాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. కానీ కాంగ్రెస్ సహా విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. కాగా బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే



అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ దేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు-డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో వీటికి ఏడాది వ్యవధి ఉంటుంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి.

# లైంగిక వేధింపుల కేసు యూట్యూబర్ ప్రసాద్ బెహరా అరెస్ట్

**హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**

లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ యూట్యూబర్ ప్రసాద్ బెహరా ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఓ వెబ్ సిరీస్ షూటింగ్ సమయంలో హీరోయిన్‌తో అసభ్యంగా ప్రవర్తించాడనే ఆరోపణలపై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేశారు. షూటింగ్ సమయంలో తనను అందరి ముందు పలుమార్లు అసభ్య పదజాలంతో దూషించాడని, అలాగే ప్రైవేటు భాగాలను తాకాడని, చెప్పలేని పదాలతో అవమానించాడని జూబ్లీహిల్స్ పోలీసులకు బాధిత యువతి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు ప్రసాద్ బెహరాపై పలు సెక్షన్స్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మా విడాకులు, పెళ్లి వారమండి, మెకానిక్ వెబ్ సిరీస్‌లతో నిందితుడు ప్రసాద్ బెహరా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల రిలీజైన కమిటీ కుర్రాళ్లు సినిమాతోనూ నటుడిగా మంచి గుర్తింపే వచ్చింది. కాగా, లైంగిక వేధింపుల కేసులో ప్రసాద్ అరెస్ట్ కావడంతో తెలుగు సినిమా ఇండస్ట్రీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది.





# మళ్లీ పెళ్లి చేసుకున్న మహిళకు చనిపోయిన భర్త ఆస్తిలో వాటా

**మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు**

**మద్రాసు,డిసెంబర్ 18తెలుగు వెలుగు :**



భర్త మరణించిన తర్వాత మళ్లీ పెళ్లి చేసుకున్న మహిళకు చనిపోయిన తన భాగస్వామి ఆస్తిలో వాటా ఉంటుందని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టం కింద మరణించిన తన భర్త ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరాకరించే నిబంధనేదీ లేదని ఓ కేసు విషయంలో వ్యాఖ్యానించింది. తమిళనాడులోని సేలం ప్రాంతానికి చెందిన మల్లిక అనే మహిళ భర్త చిన్నయ్యన్ కొంత కాలం క్రితం మరణించారు. ఆ తర్వాత ఆమె మళ్లీ పెళ్లి చేసుకున్నారు. అయితే ఆమెకు చనిపోయిన తన భర్త ఆస్తిలో వాటా ఇచ్చేందుకు చిన్నయ్యన్ కుటుంబసభ్యులు నిరాకరించారు. ఆ విషయంలో మల్లిక సేలం జిల్లా కోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆమెకు నిరాశ ఎదురైంది. దివంగత భర్త ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరోధించడానికి ఆమె పునర్వివాహం ఒక కారణమని పేర్కొంది జిల్లా కోర్టు.ఆ తర్వాత దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు మల్లిక. విచారణకు స్వీకరించిన హైకోర్టు, దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. హిందూ వివాహ చట్టం- మహిళ పునర్వివాహం చేసుకున్నా, మరణించిన ఆమె భర్త ఆస్తిని వారసత్వంగా పొందే హక్కును కల్పిస్తుందని తెలిపింది. మళ్లీ వివాహం చేసుకున్నారనే సాకుతో ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరాకరించే నిబంధన ఏదీ లేదని కోర్టు చెప్పింది. అలాంటి నిబంధన 2005లో రద్దు అయిందని గుర్తు చేసింది. వారసత్వంలో సమానత్వం పాటించాలనే సూత్రాన్ని హైకోర్టు సమర్థించింది. ఆస్తి విషయంలో మహిళలకు సమాన హక్కులు ఉంటాయని గుర్తు చేసింది.

# అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్

**అమిత్‌షాపై కాంగ్రెస్ విమర్శలు దారుణం**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,డిసెంబర్18తెలుగు వెలుగు :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న క్రమంలో...తాజాగా దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేద్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో వారు దాచలేరు. అలా అనుకుంటే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేద్కరే కారణం. గత దశాబ్దకాలంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ ఉపయోగపడ్డాయి. అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వమే కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న భూ సమస్యను మా ప్రభుత్వమే పరిష్కరించింది. నేను అక్కడ ప్రార్థనకు వెళ్లాను. అంబేద్కర్ తన చివరి ఏడాదిలో గడిపిన ఢిల్లీలోని 26 అలీపూర్ రోడ్డును మేము అభివృద్ధి చేశాం. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఆయన్ను సంపూర్ణంగా గౌరవిస్తుంది మేమే. పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా మాట్లాడి కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారు. ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి వారు సైతం ఉలిక్కిపడటంతో పాటు ఆశ్చర్యపోయారు. అందుకే ఇప్పుడు వారు నాటకాలాడుతున్నారు. కానీ, ప్రజలకు నిజం తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో షా మాట్లాడిన వీడియోను ఆయన పంచుకున్నారు. రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా అంబేద్కర్ ను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. షా దళితులను అవమానించారంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆరోపించారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ ఫొటో పట్టుకొని నిరసన తెలిపారు. ఆయన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.



# తండ్రి ఉద్యోగం కోసం ఇద్దరు సోదరులను చంపిన చంపిన సోదరి

**మిస్టరీని ఛేదించిన పోలీసులు**

**గుంటూరు, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

పల్నాడు జిల్లా: నకరేకల్లు డబుల్ మర్డర్ కేసులో మిస్టరీ వీడింది. విచారణ జరిపిన పోలీసులు కేసును చేధించారు. ప్రియుడుతో కలిసి కృష్ణవేణి పక్క స్కెచ్ వేసింది. సుపారీ ఇచ్చి మరీ అన్నల హత్యలకు స్కెచ్ వేసింది. నిందితురాలు కృష్ణవేణితో పాటు ప్రియుడు దానయ్య మరో నలుగురు మైనర్లు హత్యలో పాల్గొన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కృష్ణవేణితో పాటు ప్రియుడు దానయ్య, మరో నలుగురు మైనర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నవంబర్ 26వ తేదీన రామకృష్ణను ఇంట్లో చున్నీ బిగించి హత్య చేసి గొరంట్ల కాల్వ లో పడేశారు. అలాగే డిసెంబర్ 10న కానిస్టేబుల్ గోపి కృష్ణను ఇంట్లో చున్నీ బిగించి హత్య చేసి గుంటూరు బ్రాంచ్ కెనాల్ పడేశారు. బంధాలు, బాంధవ్యాలకు నేటి సమాజంలో విలువ లేకుండా పోతోంది. డబ్బే ప్రపంచంగా లోకం మారిపోతోంది. డబ్బు, ఆస్తి కోసం ఎంత దూరం వెళ్లేందుకైనా ఏ మాత్రం ఆలోచించరు. డబ్బు ఉంటే చాలు ఇంకేది అవసరం లేదు అన్నట్లు సమాజం తయారైంది. డబ్బుల కోసం, ఉద్యోగాల కోసం ఎంతటికైనా దిగజారిపోతున్నారు. తమ మార్గానికి అడ్డు వస్తున్నారంటే అది కన్న తల్లిదండ్రులైనా, తోడబుట్టిన వారైనా వారిని అడ్డుతొలగించేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అనేక మంది ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించుకుంటారు. మరికొందరికి తండ్రి వారసత్వంగా అంటే తండ్రి హఠాత్తుగా మరణిస్తే ఉద్యోగం వస్తుంది. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న తండ్రి.. సర్వీసులో ఉండి చనిపోతే కుమారులకు ఆ ఉద్యోగం వస్తుంది. అయితే తండ్రి ఉద్యోగం కోసం ఓ మహిళ చేయకూడని పని చేసి ఇప్పుడు వార్తల్లో నిలిచింది. తోడబుట్టువులు అని కూడా చూడాకుండా దారుణానికి పాల్పడింది. ఆమె చేసిన దారుణం చూసి పోలీసులే అవాక్కయ్యారు. ఆ తరువాత మృతదేహాలను కాల్వల్లో పడేసింది. కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో నకిరేకల్‌కు చెందిన పోలరాజు మృతి చెందాడు. పోలరాజు ఉద్యోగం కోసం కుమార్తె కృష్ణవేణి మర్డర్ స్కెచ్ వేసింది. అన్న గోపి, తమ్ముడు రామకృష్ణను హత్య చేసి మృతదేహాలను గుంటూరు బ్రాంచ్ కెనాల్, గోరంట్ల మేజర్ కాలువలో పడేసింది. ఆ తరువాత పోలీసులకు లొంగిపోయింది. ఆస్తి కోసం తోడబుట్టిన వారిని దారుణంగా హత్య చేసి కాలువలో పడేసిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నకిరేకల్లుకు చెందిన పోలరాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన ప్రభుత్వ ఉద్యోగం కోసం కూతురు కృష్ణవేణి ఘాతుకానికి పాల్పడింది. తన తండ్రి ఉద్యోగం తనకు కావాలనే ఉద్దేశంతో తన తోబుట్టువులైన గోపి, రామకృష్ణలను దారుణంగా చంపేసి మృతదేహాలను కాలువల్లో పడేసింది. గోపి.. బొల్లాపల్లి స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. రామకృష్ణ నిరుద్యోగి. అయితే వీరిద్దరికీ తండ్రి ఉద్యోగం రాకుండా.. తనకే రావాలన్న ఉద్దేశంతో ఇద్దరినీ చంపేసి గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో ఒకరిని , గోరంట్ల మేజర్ కాలువలో మరొకరిని పడేసింది. వారం రోజుల క్రితం ముప్పాళ్ల బ్రాంచ్ కెనాల్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభించిన నేపథ్యంలో ఆ మృతదేహం ఇద్దరు సోదరులలో ఒకరిదిగా పోలీసులు అనుమానించగా సోదరి మర్డర్ స్కెచ్ బయటపడింది. ఈ ఘాతుకానికి పాల్పడిన కృష్ణవేణి పోలీసుల ఎదుట లొంగిపోయి చేసిన నేరాన్ని పోలీసులకు వివరించింది. అయితే తండ్రి ఉద్యోగం కోసం ఇద్దరు సోదరులను సోదరి ఇంత కిరాతకంగా చంపేయడం నకిరేకల్ వాసులను తీవ్రంగా కలిచివేసింది.



# కొత్త ఏడాదిలో మహాకుంభమేళా

## అఖారాల పర్యవేక్షణతో కఠిన ఆంక్షలు

**అలహాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**

కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చ ర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టు పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఖారాస్‌లోని అన్ని ప్రవేశాల వద్ద పోలీసులను మోహరింప జేస్తామని.. తాము చేసిన మార్గదర్శకాలను పాటించేలా చూస్తామని నాగ సన్యాసులు చెప్పారు. ఎవరైనా దోషులుగా తేలితే శిక్ష అనుభవించాల్సిందే నని చెప్పారు. అఖారాకు చెందిన మహిళా సన్యాసి దివ్య గిరి ఈ మార్గదర్శకానికి మద్దతు ఇస్తూ మహిళా సన్యాసుల అఖారాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అఖారా వెలుపల ఒక మహిళా సాధువును ఉంచుతామని వారు వారి నుదిటిపై తిలకం పెట్టుకున్న తర్వాత మాత్రమే లోపలికి అనుమతించనున్నామని చెప్పారు.



# గజ..గజ..సింగిల్ డిజిట్‌కే పడిపోయిన ఉష్ణోగ్రతలు వణుకుతున్న ప్రజలు

**హైదరాబాద్, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచే చలి మొదలై.. ఉదయం 10 గంటల దాకా చలి తగ్గకపోవడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం గజగజ వణికిపోతున్నారు. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా హైదరాబాద్‌లో 6.2 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 7డిగ్రీలు, మెదక్‌లో 7.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శీతలగాలుల నేపథ్యంలో ఇప్పటికే ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.



# కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లింపు

**అమరావతి,డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**

కేంద్ర రక్షణ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ ప్రయాణిస్తున్న విమానానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ముందు జాగ్రత్తగా విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. నౌకాదళం హైడ్రో గ్రాఫిక్ సర్వేల కోసం ఉద్దేశించిన ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను విశాఖ నావెల్ డాక్ యార్డ్‌లో ఉదయం జరగనున్న కార్యక్రమానికి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి ఆయన విమానాశ్రయంలో బయలు దేరారు. విమానంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో విమానాన్ని దారి మళ్లించడంతో కార్యక్రమాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. కోల్?కత్తాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక్, ఓషనో గ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నిర్దేశక్?ను తీర్చిదిద్దారు. హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఇదే కావడం గమనార్హం. గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో ఈ కొత్త నౌక రూపుదిద్దుకుంది. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత అని నౌక అధికారులు తెలిపారు.



# ఏడాదిలో ఎన్ని పనులు చేసినట్లు

## ప్రజల్లో భరోసా కల్పించడంలో అడుగులు పడాలి

## రేవంత్ సంకల్పంతో సాగితేనే లక్ష్యసాధన

**హైదరాబాద్,డిసెంబర్18తెలుగు వెలుగు :**



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. అయితే ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు. మంత్రుల మధ్య సమన్వయం కనిపించడం లేదు. అలాగే ప్రతి విషయానికి ఢిల్లీ నుంచి అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి తప్పడం లేదు. అక్కడికి వెళ్లి దర్శనం చేసుకోవడం తప్పడం లేదు. హామీలపై విపక్షాలు నిలదీస్తున్నాయి. కాంగ్రెస్ గట్టిగా మాట్లాడలేని పరిస్థితి కనిపిస్తోంది. స్వరాష్ట్రంలో పదేళ్లుగా ఎదురే లేదనుకున్న గులాబి పార్టీని ఓడించి, తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇక అంతే దూకుడుగా రేవంత్ రెడ్డి పాలనలో దూసుకుపోతున్నా..కార్యాచరణలో మాత్రం దాని ప్రభావం కానరావడం లేదు. ఈ క్రమంలోనే సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా సవాలుగా మారుతోన్న వాతావరణ మార్పులను అధిగమించేందుకు రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. మూసీ పునరుద్ధరణ, సుందరీకరణ ఇందులో ప్రధానమైనది. హైడ్రా ఏర్పాటుతో హడలెత్తించినా..అంతగా ఫలితాలు కానరావడం లేదు. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణ, పునరుత్పాదక ఇంధనం తోపాటు తెలంగాణకు పచ్చదనం భవిష్యత్ తరాలకు అందించేందుకు కీలక ముందడుగు వేశారు. పర్యావరణ పునరుద్ధరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ముఖ్యమైన ప్రాజెక్టుల్లో సరస్సులు, చెరువుల పునరుద్ధరణ ప్రధానమైంది. ఒకప్పుడు చెరువులకు, సరస్సులకు పెట్టింది పేరైన భాగ్యనగరంలో కబ్జాల కారణంగా చెరువులు, కుంటలు కుదించుకుపోయి, ఉనికిని కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీంతో చెరువుల్లోని అక్రమ కట్టడాలను పని పడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరు 75 చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ మహానగరం పరిధిలోని మొత్తం 2000 చెరువుల రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నిర్జీవమైన నీటి వనరులను పునరుద్ధరించనున్నారు. జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు భూగర్భ జలాలు నిండేలా ప్రణాళికలు చేస్తున్నారు. వలస పక్షులను తిరిగి తెలంగాణ గడ్డపై విహారించేలా ఏ÷÷-లాన చేస్తున్నారు. చెరువులకు కొత్త శోభ తీసుకురావడంతో ఫ్లెమింగోలు, రెడ్ బ్రెస్టెడ్గ ÷÷-లక్యాచర్ వంటి జాతులకు చెందిన పక్షులు తిరిగిరావాలని భావిస్తున్నారు. పర్యావరణ పునరుద్ధరణతో పాటు మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూర్చనుందని ప్రకృతి ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. జీవ వైవిధ్యానికి సరైన చిరునామా అమీన్‌పూర్ చెరువు. రకరకాల పక్షులు, జంతువులకు నిలయం ఇది. ఏకంగా 350 ఎకరాల్లో విస్తరించిన అమీన్‌పూర్ చెరువు.. పెద్దచెరువు, కొత్తచెరువు, కొమ్ముచెరువు అనే మూడు చెరువుల గొలుసుకట్టు. ఇంత పెద్ద చెరువును కబ్జాలకు గురైంది. పెద్ద చెరువు నుంచి తూముల ద్వారా వచ్చే నీటిని సైతం కబ్జాదారులు మూసివేశారు. కొత్త చెరువును దాదాపు ఆనవాళ్లు లేకుండా చేశారు. ఈ మధ్య పెద్ద చెరువుకు సబంధించిన అలుగు, తూములు మూసివేయడంతో వర్షం వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందిపడుతున్నారు అమీన్‌పూర్ వాసులు. దీనికితోడు పశు పక్షాదులకు నిలయమైన అమీన్‌పూర్ వలస పక్షులు అంతరించి పోతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీన్‌పూర్ చెరువు వద్ద కనిపించిన అరుదైన రెడ్ ఫ్లైక్యాచర్‌కు సంబంధించిన చిత్రాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పర్యావరణ పునరుద్ధరణ కోసం సాగుతోన్న కార్యక్రమాలకు ఇది సాక్ష్యమని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అమీన్ పూర్ చెరువుకు పూర్వవైభవం రావటమే కాకుండా.. జీవ వైవిధ్యం కూడా తిరిగి సంతరించుకుంది. ఇందుకు నిదర్శనమే..గ ÷÷-లక్యాచర్ లాంటి అరుదైన జాతి పక్షులు ఇక్కడికి విచ్చేయటమే అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అయితే ఇక మిగిలింది నాలుగేళ్లు.. ఈ కాలంలో చేయదగిన పనులు ఎన్నో ఉన్నాయి. వీటిని ఎలా ఒడ్డిక్కిస్తారన్నది కూడా ముఖ్యమే.

# ధరణి స్థానంలో భూ భారతి

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీలుకు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్న దాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం'అని పొంగులేటి సభలో వివరించారు. తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ -భూభారతి చట్టాన్ని రూపొందించామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఇటువంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, నాటి ప్రతిపక్షనేత , నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , నేటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్బంగా ధరణిని సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు,కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు . సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేసముద్రం మండలం నారాయణపురంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్లలను బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారని , ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని చెప్పారు. అంతేగాక సర్వేనెంబర్లు 149,150, 154,156, 168 తదతరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి -2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చిచెప్పారని దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వివరించారు. భూభారతి బిల్లుకు సంబంధించి 22-23 సార్లు అభిప్రాయాలు తీసుకున్నామని, అందువల్లే బిల్లు ప్రవేశపెట్టడంలో .జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగ పడేలా బిల్లు తయారుచేసేందుకు కృషి చేశామని, సాదాసీదా బిల్లును ప్రజలపై రుద్దే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. భూమి చుట్టూ మనిషి జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి, భూమికి విడదీయరాని అనుబంధం ఉంది. భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బతికే అవకాశాన్ని ఇస్తుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ గత ప్రభుత్వం దీన్ని విస్మరించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏండ్లు విజయవంతంగా అమలైంది. ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ లాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు ఒక భద్రత, భరోసా. అందుకే ఇప్పటికీ ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారు. ధరణి కారణంగా భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది. కాళ్ళకింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదనను చెప్పుకోడానికీ మార్గం లేకుండా చేసింది.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా సీఎం రేవంత్‌రెడ్డి గారి సూచన మేరకు ధరణి కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భూ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం. రెవెన్యూ చట్టాలను ఈ కమిటీ అధ్యయనం చేసింది. ప్రజల నుంచి చట్టం రావాలనే ఉద్దేశంతో అదే రోజున సీసీఎల్ఏ వెబ్‌సైట్‌లో కూడా ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచాం. దాదాపు పాతిక రోజుల పాటు ప్రజా ప్రతినిధులు, రైతుసంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాన్య ప్రజానీకం, రిటైర్డ్ అధికారుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించాం. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు సదస్సులు నిర్వహించి అభిప్రాయాలను స్వీకరించారు. చివరకు 2020 చట్టంలో ప్రధాన పాత్ర పోషించిన తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచనలు కూడా స్వీకరించాం. ఒక చట్టం మీద ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా వచ్చే మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ (అథారిటీ)ని ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా పనికొచ్చేదున్నదంటే... రిజిస్ట్రేషన్, ఆ వెంటనే మ్యుటేషన్ జరిగే వెసులుబాటే. కానీ దురదృష్టవశాత్తూ తప్పులకు పరిష్కారం చూపే వ్యవస్థే లేదు. సేల్ డీడ్, వారసత్వం ... కాక కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ పవర్స్ ను ఆర్డీవో ....సాదా బైనామా ... : 2020 నవంబరు 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన సుమారు 9.24 లక్షల దరఖాస్తులకు పరిష్కారం...చూపుతామని అన్నారు. దేశంలో ప్రతీ పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో మన రాష్ట్రంలో భూములకూ భూధార్ నంబర్...తెస్తామని అన్నారు. 2014కు ముందు రెవెన్యూ రికార్డుల నిర్వహణ, జమాబందీ ఎలా ఉండేదో ఇకపైనా అదే విధంగా కొనసాగిస్తాం. త్వరలోనే ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తాం. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. భూ వివాదాల గ్రీవెన్స్, అప్పీళ్ళ కోసం లాండ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు... అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి సంఖ్యపై ప్రభుత్వ నిర్ణయం...ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్ ను ఈ చట్టంలో పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ అధికారులపై చర్యలు: ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై చర్యలు తీసుకుని శిక్షించే అధికారాన్ని ఈ చట్టం ద్వారా తీసుకొస్తున్నాం అన్నారు. 2014 కి ముందు పాస్ బుక్కులు కలిగి ఉంది అనుభవదారుడిగా పొసిషన్ లో ఉన్న వారు ధరణి తరువాత రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. భూ భారతిలో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతాభావానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఈ చట్టం వీరికి సముచిత స్థానం కల్పిస్తాం.రెవెన్యూ రికార్డులు టాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ కార్యాలయాలలో భద్రపరుస్తాం అన్నారు. గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా లాకర్లలో బంధించింది. ఇప్పుడు భూ-భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్‌ప్లే చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఎవరైనా భూ భారతి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు. ఆ భూముల్ని పరిరక్షించేలా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం. భూ-భారతిలో దరఖాస్తు చేసుకున్న భూములున్న ఆసాములకు వారి మొబైల్ నెంబర్లకే అప్‌డేట్స్ వెళ్ళే సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. గతంలో ధరణి కారణంగా అన్యాక్రాంతమైన భూముల వివరాలను భూ భారతి ద్వారా బట్టబయలు చేస్తాం. 2014కు ముందు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల జాబితాలోని రెవెన్యూ, ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, ఫారెస్ట్ తదితర భూముల వివరాలను ధరణిలోని డేటాతో పోల్చి చూసి అన్యాక్రాంతమైన భూముల వివరాలను బహిర్గతం చేస్తాం. ప్రభుత్వ భూముల్ని ఆక్రమించినవారు ఎంత పెద్దవారైనా వదిలేది లేదు. ఆ భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం. రూల్స్ ఫ్రేమ్ అయిన తర్వాత గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు పెట్టి అధికారులతో పాటు నేను, సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి పరిష్కారాన్ని యుద్ధ ప్రాతిపదికన కనుగొంటాం.అందరికీ ఆమోదయోగ్యంగా తీసుకొస్తున్న భూ-భారతి చట్టం కనీసం వందేళ్ళు వర్ధిల్లుతుందని ఈ ప్రభుత్వం బలంగా నమ్ముతున్నదని మంత్రి వివరించారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690